నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం | ఏప్రిల్ 14 , 2024 | www.navatelangana.com

చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ- నార్కట్‌పల్లి

స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నార్కట్ పల్లి పట్టణంలో చలివేంద్రం ఏర్పాటుచేసి డాక్టర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ గౌడ్, మాజీ సర్పంచ్ బింగి కొండయ్య,ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య, పైల భాస్కర్, పైలశంకర్, జక్కలి రవి, కర్నాటి గణేష్ పైల మహేష్ పాల్గొన్నారు.

దూడల లక్ష్మమ్మకు నివాళులు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఇటీవల చౌడంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, స్కూల్ చైర్మన్ దూడల సైదులు మాతృమూర్తి దూడల లక్ష్మమ్మ మృతిచెందింది. శనివారం జరిగిన ఆమె దశదిన కర్మలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పాల్గొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చౌడంపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ దామర ఉదయ్ కుమార్ దూడల, స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దూడల అంజయ్య చెరుకుపల్లి బక్కయ్య, దూడల వెంకన్న, చెరుకుపల్లి సైదులు, చెరుపల్లి కృష్ణయ్య , దేశి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మర్రి ప్రభాకర్, నర్ర సందీప్ రెడ్డి, దామర మల్లేష్, తదితరులు పాల్గొన్నారు .

మోడీ పదేండ్ల పాలనలో దేశం పతనం

- ప్రశ్నించే గొంతు పార్లమెంట్‌లో ఉండాలి
- భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించండి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



ప్రజలకు నష్టం చేస్తున్న నరేంద్రమోడీ పదేండ్ల పాలనలో దేశం పూర్తిగా పతనమైందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలు చాలా ప్రాధాన్యమైనవని తెలిపారు. ఈ ఎన్నికలు దేశ భవిష్యత్తు, ప్రజలందరి భవిష్యత్తు అన్నారు. ప్రశ్నించే గొంతు పార్లమెంట్‌లో ఉండాలన్నారు. దేశంలో పదేండ్ల నరేంద్ర మోడీ పాలనలో బీజేపీ దుర్మార్గమైన విధానాలను అవలంబించిందన్నారు. పేద ప్రజలకు నష్టం కలిగించే విధంగా పరిపాలన కొనసాగించిందని విమర్శించారు. బీజేపీ పాలనలో 60వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేయడంలో మోడీ విఫలం చెందారన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామన్న మోడి ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టే విధంగా ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెట్టారన్నారు. లక్షల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పగించారని తెలిపారు. ధరల మీద ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరిచిందన్నారు. జీఎస్టీ తీసుకొచ్చి లక్షల కోట్ల పన్ను ప్రజలతో కట్టించి, తీవ్రంగా నష్టపర్చుతున్నారని విమర్శించారు. 60ఏండ్ల కాలంలో ఏ ప్రధానమంత్రి చేయని అప్పులను పదేళ్లలో మోడీ 55 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. దేశ సంపదను దోచి కార్పొరేట్లకు అప్పజెప్పున్నారని తెలిపారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజల మధ్య తగాదాలు పెట్టడమే బీజేపీ పనిగా పెట్టుకుందన్నారు. బీజేపీలో ఉంటే నీతిపరులు లేకుంటే అవినీతిపరులా అని ప్రశ్నించారు. బీజేపీకి వ్యతిరేకంగా ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీల నాయకులపై సీబీఐ, ఈడీ దాడులు చేయిస్తూ జైలులో పెడుతున్నారని తెలిపారు. బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థను వాడుకొని అడుగడుగునా ఆటంకం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. అయోధ్యలో బాలరాముడిని పెట్టి భక్తులతో సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మూడోసారి మోడీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేసి బీజేపీ నియంతృత్వ పాలన సాగిస్తుందని తెలిపారు. బీజేపీ అధికారంలోకి రాకుండా అడ్డుకోవడానికి ప్రతి ఓటరూ నడుం బిగించాలన్నారు.

రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాల్లో భువనగిరి పార్లమెంట్ నుండి సీపీఐ(ఎం) పోటీచేస్తుందన్నారు. అవకాశవాదులు, అవినీతిపరులు, పార్టీలు మారే బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను భువనగిరి పార్లమెంట్‌లో చిత్తుగా ఓడించాలన్నారు. మూసీ నది ప్రక్షాళన కోసం పాదయాత్ర చేయడంతోపాటు సాగు, తాగునీటి కోసం ప్రాజెక్టులు పూర్తిచేయాలని పోరాటాలు నిర్వహించడంలో కమ్యూనిస్టులు కీలకపాత్ర పోషించారన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ.జహంగీర్ విద్యార్థి దశ నుండే పార్టీలో కొనసాగుతూ 35 ఏండ్లుగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు. మూసీ నది ప్రక్షాళన, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై అలుపెరగని పాదయాత్ర, పోరాటాలు నిర్వహించిన జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అయితగోని విజయ్‌కుమార్, సీపీఐ(ఎం) మండలకార్యదర్శి గంగదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, బూర్గు కృష్ణారెడ్డి, బండారు నర్సింహా, సంస్థాన్‌నారాయణపురం మండలకార్యదర్శి దోడ యాదిరెడ్డి పాల్గొన్నారు.

2028 డిసెంబర్ నాటికి
ఎస్ఎల్‌బీసీ, డిండి ఎత్తిపోతల పనులు పూర్తి

- భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

నవతెలంగాణ -దేవరకొండ



2028 డిసెంబర్ నాటికి నల్గొండ జిల్లాకు సాగు, తాగునీటికి ఆధారమైన ఎస్ ఎల్ బి సి ,దిండి ఎత్తిపోతల పనులు పూర్తి చేస్తామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని సాయి శివ గార్డెన్ లో నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి జానారెడ్డి తో కలిసి ఆయన మాట్లాడారు .డిండి రిజర్వాయర్లకు నీళ్ల ఎక్కడినుండి తెస్తారో తెలియకుండానే కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టులు మొదలుపెట్టిందన్నారు. కెసిఆర్ నిర్లక్ష్యం, అబద్ధాలు ,కాలయాపన వల్ల ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురై నల్గొండ జిల్లా ఎడారిగా మార్చారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి ,తాను ఒక టీం గా ఏర్పడి జిల్లాలోని ఎమ్మెల్యేలతో ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించామని అన్నారు. పనికిరాని టిఆర్ఎస్ ప్రభుత్వం నీళ్ల ఎక్కడి నుండి తెస్తారోచెప్పలేదన్నారు .తాము జిల్లా ఎమ్మెల్యే తో జరిపిన సమీక్షలో ఏదుల నుండి డిండికి నీళ్ల తెచ్చి పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గంలో కంబాలపల్లి ,పోగిల్ల ,పెద్దమునిగల్, పెద్దగట్టు, అచ్చంపేట పట్టి చందంపేట, చిట్యాల లిఫ్ట్ ఇరిగేషన్ కూడా పూర్తి చేస్తామన్నారు. పార్లమెంటులో ఎంపీగా తాను ఒత్తిడి చేయడం వల్లనే గిరిజనులకు తెలంగాణ ప్రభుత్వం రిజర్వేషన్లు ప్రకటించిందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయిందని, కేసీఆర్ అహంకారం, అవినీతి వల్ల జనం గుడ్ బై చెప్పారని అన్నారు. మోడీ ప్రభుత్వం తెలంగాణకు మోసం చేసిందన్నారు. బీజేపీకి ఓటు అడిగే హక్కు లేదన్నారు. తెలంగాణ విభజనలో గిరిజన యూనివర్సిటీ ఇవ్వాలని ఉన్నప్పటికీ ఆంధ్రకు ఇచ్చిందన్నారు తెలంగాణలో కాంగ్రెస్ 14 స్థానాలు గెలవబోతుందన్నారు. దేశంలోని అత్యధిక మెజార్టీతో నలగొండ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన తెలంగాణ సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం పని చేస్తుందని మాజీ మంత్రి జానారెడ్డి అన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి, బి ఆర్ఎస్ పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలు మోసం చేసిందన్నారు. మోడీ సెంటిమెంటు, అణచివేత ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవాలని చూస్తున్నారన్నారు . ఆశించి మోసపోయిన ప్రజలు పార్లమెంటు ఎన్నికలలో ఆ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రావి నారాయణరెడ్డి మనుమడు రఘువీర్ రెడ్డిని దేశ ప్రజలు గర్వించే విధంగా దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ఎంపీపీలు నల్లగా జాన్ యాదవ్ ,రేఖ శ్రీధర్ రెడ్డి, పార్వతి, భవాని ,జడ్పిటిసిలు మాధవరం దేవేందర్ రావు, బుజ్జి లచ్చిరాం, బాలు నాయక్, పిఎసిఎస్ చైర్మెన్ జాల నరసింహారెడ్డి, వేణుధర్ రెడ్డి, జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్, ముక్క మాల వెంకటయ్య గౌడ్, కిన్నెర హరికృష్ణ ,కుర్ర రామ్ సింగ్ పాల్గొన్నారు.

ప్రజల కోసం కొట్లడే
కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేరు

- భువనగిరి నుండి క్యామ మల్లేష్ గెలుపు ఖాయం
- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ- నకిరేకల్



ప్రజల కోసం కొట్లాడే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేరని మాజీ మంత్రి జీ. జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నకిరేకల్ నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫేక్ న్యూస్‌లు, తిట్ల పురాణాలు తప్ప కాంగ్రెస్‌కు ఇంకొకటి లేదన్నారు. రైతులు పొలాలు ఎండి ఇబ్బందులు పడుతుంటే వారికి అవి పట్టడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో ఇప్పటికీ 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ప్రధాన పత్రికలు ఇలాంటి విషయాలను రాయడం లేదన్నారు. ఇదంతా ప్రభుత్వ పెద్దల ఆదేశాలతోనే జరుగుతుందని దుయ్యబట్టారు. ప్రజలకు ఇచ్చిన హామీల నుండి తప్పించుకునే అందుకే ఇలాంటి వార్తలు డ్రామాలు మొదలు పెట్టారన్నారు. ఏ విషయంలో విచారణ చేసుకున్న ఇబ్బంది లేదని ఆనాడే చెప్పినట్లు వివరించారు. పొలాలు ఎండి రైతులు ఇబ్బందులు పడుతుంటే ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ధైర్యం చెప్పినందుకు ముందుకు కదిలిందన్నారు. స్వయంగా కేసిఆర్ సూర్యాపేటకు వచ్చి రైతుల బాధలు విని రైతులు అధైర్య పడొద్దని ధైర్యం చెప్పినట్లు వివరించారు. రైతుల మరణాల జాబితా కావాలని రేవంత్ రెడ్డి అడిగితే నాలుగు గంటల్లోనే పంపించిన కూడా పట్టించుకోవడం లేదన్నారు. కేసీఆర్ లాగా ఊడగొడతా అంటారు.. రండ అంటారు.. ఇదేనా మీ సంస్కృతి అని ప్రశ్నించారు. కొంతమంది వ్యాపారస్తులను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కనబడటం లేదన్నారు. రేవంత్ రెడ్డికి మోడీ గుజరాత్ పాలనే ఆదర్శమని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. బీజేపీకి ప్రజల కష్టాలు కనబడటం లేదని, రైతుల వద్దకు వెళ్లటం లేదన్నారు కాంగ్రెస్, బీజేపీలు కలిసి డ్రామాలు ఆడుతున్నాయని దుయ్యబట్టారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో భువనగిరి నియోజకవర్గం నుండి క్యామ మల్లేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజల్లోకి వెళ్లి వివరించాలన్నారు. 420 హామీలు ఇచ్చి మోసం చేసిన 420 కాంగ్రెస్ పార్టీ అని ప్రజలకు వివరించాలని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ గెలిస్తేనే ప్రజలకు ఉపయోగమని, అందరూ సంఘటితంగా ఉండిబీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ మాట్లాడుతూ తనను ఎంపీగా గెలిపిస్తే భువనగిరి నియోజకవర్గంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో రాజ్యసభ ఎంపీ బడుగు లింగయ్య యాదవ్, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్లు బండా నరేందర్ రెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్, డాక్టర్ ప్రసన్నరాజ్, దూదిమెట్ల బాలరాజు యాదవ్, చింతల సోమన్న, జెడ్పీటీసీలు మాదా ధనలక్ష్మి నగేష్ గౌడ్, తరాల బలరాం తో పాటు టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

- ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలి
- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు.గత రాత్రి కురిసిన అకాల వర్షం దృష్ట్యా శనివారం ఆయన ఎస్ఎల్బీసీ, కొత్తపల్లి, మరికొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిస్థితులను పరిశీలించారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే కొనుగోలు చేయాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని , వర్షానికి ధాన్యం తడవకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీ స్కూల్‌కు వాటర్ కన్జర్వేషన్ స్టేట్ లెవెల్ అవార్డు

నవతెలంగాణ - చండూరు

స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు వాటర్ కన్జర్వేషన్ స్టేట్ లెవెల్ అవార్డు లభించింది. జలమండలి సూచనల మేరకు గాంధీజీ స్కూల్ అపూర్వ స్పందనతో స్పందించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు జల సంరక్షణ పై అవగాహన కల్పిస్తూ వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసి, ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా మార్చి 22న సామూహికంగా జల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అందుకుగాను జలమండలి, మమత ఎడ్యుకేషనల్ సొసైటీ, సేవ్ ఎర్త్ ఫౌండేషన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థల సమన్వయంతో జల ప్రతిజ్ఞను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. అందులో పాల్గొన్నందుకు మార్గదర్శకంగా జల సంరక్షణ కోసం వివిధ కార్యక్రమాలలో భాగస్వాములైన గాంధీజీ స్కూల్ చండూరు యాజమాన్యానికి అభినందనలు తెలియజేస్తూ, వాటర్ కన్జర్వేషన్ - 2024 అవార్డును గాంధీ సంస్థల వైస్‌చైర్మెన్, మమత ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ టి. సురేందర్ లు గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ సరికొండ వెంకన్న, ఎ ఎస్ ఎన్ మూర్తి లకు అవార్డు ను అందజేశారు . ఈ సందర్భంగా ముఖ్య అతిథులు డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ సంస్థల చైర్మెన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మమత ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ యానాల రాధిక, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సీఈఓ చైతన్య రెడ్డి, పి. సాయి తదితరులు పాల్గొన్నారు.

జహంగీర్‌ని గెలిపించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ- కట్టంగూర్



భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థుల్ని ఓడించి నిరంతరం ప్రజల కోసం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్ ను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీ నారాయణ పిలుపునిచ్చారు శనివారం మండల పరిధిలోని మునుకుంట్లలో ఉపాధి హామీ కూలీలను కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఇస్మాయిల్ పల్లిలో ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఒకవైపు మతోన్మాద విధానాలు, మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి,ధరలను విపరీతంగా పెంచి ప్రజలపై తీవ్రమైన భారాలు వేస్తున్న బీజేపీకి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ తీవ్రమైన కరువుతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. కాంగ్రెస్ కు కూడా ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు, మొన్నటి వరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పరిపాలించి ప్రజల నుండి దూరమైందని నేడు మళ్ళీ అధికారం నిలబెట్టుకోవడం కోసం మాయమాటలు చెబుతూ ముందుకు వస్తున్నారన్నారు. వీరందరినీ ఓడించాలని నిరంతరం ప్రజా సమస్యలపై రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీల సమస్యలపై, నిరుద్యోగ సమస్యపై, పరిశ్రమల కాలుష్యంపై, మూసీ జల కాలుష్యంపై, ధరల పెరుగుదలపై అనేక పోరాటాలు నడుపుతున్న సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి.జహంగీర్ కి ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. పార్లమెంట్ వేదికగా ప్రజా సమస్యలపై పోరాడే వారు ఎంపీగా గెలవడం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుందని అందుకే ప్రజలంతా ఒకసారి ఆలోచించి ఈ పార్లమెంటు ఎన్నికల్లో సిపిఎం కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, దండెంపల్లి సత్తయ్య, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, కట్టంగూర్ జోన్ కన్వీనర్ కట్ట బక్కయ్య, జాల రమేష్, ఊట్కూరి యాదయ్య, ఊట్కూరి సుజాత శ్రీను, పెంజర్ల కృష్ణ ,జాల ఆంజనేయులు , గోగిరెడ్డి సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలు, పోరాటాలే సమస్యల పరిష్కారానికి మార్గాలు

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ- నల్లగొండ టౌన్



ఉద్యమాలు, పోరాటాలే సమస్యల పరిష్కారానికి మార్గాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆ సంఘం11వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని శనివారం నల్లగొండ జిల్లా కార్యాలయంలో పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటు నుంచి దశాబ్ద కాలంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాట పంథాలో ఎనలేని కృషి చేస్తూ ఉపాధ్యాయుల మన్ననలు పొందుతున్న ఏకైక సంఘంటీఎస్‌యూటీఎఫ్ అన్నారు. నూతన రాష్ట్రం ఏర్పాటైనప్పటికీ పాలకుల వర్గ స్వభావం కారణంగా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కావట్లేదని, రానున్న రోజుల్లో గత ఉద్యమ స్ఫూర్తితో నిక్కచ్చిగా పోరాడి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి టీఎస్ యుటిఎఫ్ ముందుంటుందని తెలియజేశారు. టిఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ల వెంకటేశం మాట్లాడుతూ గత పదేండ్ల కాలంగా ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యం అయిందని, ప్రస్తుత ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బడుగు అరుణ , కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి , జిల్లా కార్యదర్శులు గేర నర్సింహ,రమాదేవి, జిల్లా నాయకులు యం.మురళయ్య, పగిడిపాటి నరసింహ, ఎరనాగుల సైదులు,ఇష్తికార్ అలీ, సి.హెచ్.రవి,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్ కేసుల్లో శిక్షల శాతం పెరిగేలా పని చేయాలి

- ఏఎస్పీ రాములునాయక్
- కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు శిక్షణా కార్యక్రమం

నవతెలంగాణ- నల్లగొండ టౌన్



డ్రగ్ కేసుల్లో శిక్షల శాతం పెరిగేలా పని చేయాలని అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో కోర్టు డ్యూటీ అధికారులకు ఎన్డీపీయస్ కేసులలో శిక్షల పురోగతి పైన నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి కేసులో తప్పు చేసిన నిందితులకు శిక్ష పడేలా చేయడం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత గౌరవం, నమ్మకం పెరుగుతుందని అన్నారు. కేసుల్లో శిక్షల అమలు, పెండింగ్ కేసుల పరిష్కారానికి సంబంధించి పలువురు కోర్టు కానిస్టేబుళ్లను అడిగి కేసుల పురోగతిపై సూచనలు చేశారు. కోర్టు అధికారులు సమన్వయంతో పని చేయడం ద్వారా సాక్షులను, నింధితులను, బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని చెప్పారు. నేరస్తులకు శిక్షలు పడేలా పని చేయడంలో సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారితో పాటు కోర్టు డ్యూటీ సిబ్బందికి చాలా బాధ్యత ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ సైదా, సీఐ సైదులు, ఐటి సెల్ సిబ్బంది,జిల్లాలోని పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవ తెలంగాణ- నార్కట్ పల్లి

రోడ్డు ప్రమాదంలో కారు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం మండల పరిధిలోని గోపాలపల్లి గ్రామ శివారులో ఎన్ హెచ్-65 రోడ్డుపై చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై నర్ర అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... గుర్తుతెలియని మగ వ్యక్తి వయస్సు 55 నుండి 60 ఏండ్లు ఉంటుంది. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా ఆ సమయంలో విజయవాడ వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న తెలుపు రంగు కలిగిన గుర్తు తెలియని కారు ఢీకొట్టి వెళ్లిపోయింది. ఆయనకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. గోపాల య పల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ- నార్కట్‌పల్లి



నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఆరిఫ్ పిలుపునిచ్చారు. ఎంజి యూనివర్సిటీలో శనివారం ఆ యూనియన్ నల్లగొండ పార్లమెంటు పరిధి ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15న సూర్యాపేటలో జరగబోయే పార్లమెంట్ ఎన్ఎస్‌యుఐ రివ్యూ మీటింగ్ ని జయప్రదం చేయాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం చేసిన ఆగడాలను ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గం ఇన్ చార్జ్ హరి ప్రసాద్ ,రితేష్ రావు మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధ్యక్షులు సర్దార్ నరేందర్ , నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు

నేరేడుచర్ల: మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ 2003-04 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ. 30వేలు వెచ్చించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. స్థానిక ఎస్సై రవీంద్ర నాయక్ చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. పాఠశాల భద్రత కటసం ప్రధానోపాధ్యాయులు బట్టు మధు కోరిన వెంటనే తమ బ్యాచ్ పూర్వ విద్యార్థులు అందరూ సహకరించగా 30 వేలతో ఈ కార్యక్రమం చేపట్టామని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఎస్సై రవీంద్ర నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో విద్యాసంస్థల భద్రత దృష్ట్యా పాఠశాల పూర్వ విద్యార్థులు సిసి కెమెరాలు 30 వేల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ ప్రస్తుతం పాఠశాలలో రాత్రి కాపలాదారు లేక పాఠశాలలోగల విలువైన సామగ్రి రికార్డుల భద్రత ఇబ్బందిగా మారిందన్నారు. వాటి భద్రత దృష్ట్యా పూర్వ విద్యార్థులను ఇటీవల పాఠశాలలో వారి ఆత్మీయ సమ్మేళనసమావేశంలో కోరగా స్పందించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి



సూర్యాపేట: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని డీఎస్పీ రవి అన్నారు. శ్రీ చైతన్య పాఠశాలలో గత నెలలో నిర్వహించిన ఏఎస్‌టిఎస్ఓ ఫైనల్ లెవెల్ పరీక్షలలో పాఠశాలకు చెందిన 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో 156 మంది స్వర్ణ పతకాలను, 285మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్ లను సాధించారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించి మాట్లాడారు. ప్రతి విద్యార్థికి ఏదో ఒక రంగంలో అభిరుచి ఉంటుందని, దానిని గుర్తించి ప్రోత్సహిస్తే అత్యుత్తమంగా రాణించ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం సుధాకర్, కో ఆర్డినేటర్ నాగేందర్, ప్రిన్సిపాల్ సతీష్, స్కూల్ డీన్ ప్రవీణ్, ఐపీఎల్ ఇన్‌చార్జ్ కె.ఎస్. ఆర్, బ్యాచ్ ఇన్‌చార్జ్ మంగి రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధాన్యం కేంద్రంలో సరైన వసతుల్లేక అవస్థలు పడుతున్న రైతులు



నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట పరిధిలోని ఇమాంపేట ఐకేపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు సెంటర్-1(సాయి బాబా గుడి పక్కన)సెంటర్ దురాజ్ పల్లి నుండి నేరేడు చర్ల రోడ్డు వెళ్లే రోడ్డు పక్కన సుమారు డెబ్బై మంది రైతులు ధాన్యం తీసుకొచ్చారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన రైతుల అవస్థలు అంతా ఇంతాకాదు. ఎండకు ఎండుకుంటూ నీళ్లలేక, నీడన ఉందామంటే టెంట్ లేక ఇక్కడ సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. రైతులు పలు మార్లు మంచి నీళ్ల గురించి అడిగిన కూడా సంఘం అధ్యక్షురాలు రేపు మాపు అంటూ మాటలు దాటవేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు . మా బాధలు ఎవరికీ చెప్పుకోవాలి అంటూ వారిగోడును వెలిబుచ్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని కేంద్రాల్లో రైతులు ఎక్కడ కూడ ఇబ్బంది పడకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలంటూ ఆదేశాలు జారీ చేసినా కొన్ని కేంద్రాల్లో పట్టించుకోవడంలేదు. శనివారం జిల్లా కలెక్టర్ అదే కొనుగోలు కేంద్రానికి వచ్చి విజిట్ చేసి వెళ్లారు. రైతుల సమస్యలను కలెక్టర్ దృష్టికితీసుకెళ్లకపోవడం భాధాకరం. ప్రతిసెంటర్ లో టెంట్ ఉండాలి, మంచి నీరు ఉండాలి, వేసవి కాలం దృష్య ఆరోగ్య కిట్టు ఏర్పాటు చేయాలని ముందే చెప్పిన కూడా కొన్ని సెంటర్ లలో పాటించకపోవడం శోచనీయం. ఏదేమైనా ప్రతి సెంటర్ లో కలెక్టర్ చోరువ తీసుకొని రైతులకు అన్ని మౌలిక వసతులు కల్పించి వారిని ఆదుకోవాల్సిందిగా రైతులు కోరుకుంటున్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం, మహ్మదాపురం, ధర్మాపురం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం అదనపు కలెక్టర్ బిఎస్ లత డిఎంపీ రాములు, డిఎస్ఓ పుల్లయ్యతో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు సూచనలు చేశారు. రైతులతో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏంబిలు చేసేప్పుడు రైతులు సరి చూసుకోవాలన్నారు. ట్యాబ్ లో వివరాలు నమోదు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుల బిల్లులను సివిల్ సప్లై కార్యాలయంలో అందజేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఆయా కేంద్రాల్లో రైతులు హమాలీలకు ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా 236 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ఆయా కేంద్రాల్లో తప్పనిసరిగా టెంటు, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం దిగుబడికి అనుగుణంగా జిల్లాలో గన్ని సంచుల కొరత లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గతంలో సంచుల కొరత కారణంగా అక్కడక్కడ కొనుగోలు ఆలస్యమయ్యాయని, ఈ సారి ఆ ఇబ్బందులు తొలగించేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి, ఏపిఎం అజయ్ నాయక్, ఏఓ కృష్ణ సందీప్, ఆర్లైలు సుందరి మట్టయ్య, దైద స్వప్న, ఏఈఓ కారింగుల గోపి, సిసి చెన్నయ్య, విఓఏ విజయ, ఇందిరమ్మ, నీరజ, సుమతి, స్వరూప, శైలజ, చంద్రకళ, లలితమ్మ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో టీఎస్‌యూటీఎఫ్ పెద్దన్న పాత్ర



- టీఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.రాములు

నవతెలంగాణ-సూర్యాపేట

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో టీఎస్ యుటిఎఫ్ పెద్దన్న పాత్ర పోషిస్తూ ఐక్య ఉద్యమాలు నిర్మించడంలో ప్రముఖ పాత్ర పోషించిందని రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.రాములు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక సంఘ కార్యాలయంలో జిల్లా శాఖ ఆధ్వర్యంలో పతా కాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఎస్.సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఎస్‌యూటీఎఫ్ తెలంగాణ రాష్ట్రంలో గత దశాబ్ద కాలంగా ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి నిరంతరం పోరాటాలు చేసిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో సమాంతరంగా ఆంగ్ల మాధ్యమ విధానాన్ని ప్రవేశపట్టుటలో ప్రముఖ పాత్ర పోషించిందని పేర్కొన్నారు. రెండవ పీఆర్సీ ఫిట్మెంట్ పెంచడంలో కృషి చేసిందని చెప్పారు. మన ఊరు మనబడి పథకంలో భాగంగా పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జే యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కె అరుణ భారతి ,జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు బి పాపిరెడ్డి ,బి ఆడం, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి అనిల్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ డి శ్రీనివాస్ చారి, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ బి ఆనంద్, వివిధ మండలాల బాధ్యులు ఏ సీనయ్య, బి శేషాచారి ,జి నర్సయ్య ,ఎస్ అంజయ్య,ఎం ఆంజనేయులు, కే రాఘవులు, డి కృష్ణ, ఎం వంశీ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు ఉపాధ్యాయులు కృషి చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా పూర్వపు అధ్యక్షులు ఆర్ ధన మూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావులు అన్నారు. శనివారం పట్టణంలో యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యూటీఎఫ్ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ అనే లక్ష్యాలతో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు.



ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి కృషి చేయాలి అన్నారు. ఏప్రిల్ చివరి వారంలో గ్రామాల్లో గడపగడపకు తిరిగి విద్యార్థులను నమోదు చేసుకోవాలన్నారు. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పిల్లలకు విద్యనందిస్తూ బడులను బలోపేతం చేసుకోవాలన్నారు. హక్కులతో పాటు బాధ్యతలను నిర్వహించాలన్నారు అనంతరం పతాక ఆవిష్కరణ చేసి యుటిఎఫ్ పథకానికి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆడిట్ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, డివిజన్లోని మండలాల అధ్యక్ష కార్యదర్శులు మాతంగి శ్రీనివాస్, పిచ్చయ్య, మండవ ఉపేందర్, ఆంజనేయులు, బచ్చయ్య, నక్క శ్రీను, మోతిలాల్, బాబు, దస్తగిరి, సీనియర్ నాయకులు కిషోర్, పాండురంగ చారి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు చందా శ్రీనివాస్, డోర్నీస్, అక్షపతి, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.



దేవాలయానికి ఏఎస్ఐ రూ.1.5 లక్షలు విరాళం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో నూతనముగా నిర్మించిన శ్రీ కంఠమహేశ్వర నూతన దేవాలయానికి గ్రామానికి చెందిన ఏఎస్ఐ మేకపోతుల శంకర్ ప్రమీల దంపతులు రూ.లక్ష యాభై వేలను ఆలయ చైర్మన్ మేకపోతుల జానయ్య, పెద్ద గౌడ్ మేకపోతుల రాందాస్ దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మేకపోతుల శంకర్ దంపతులను ఘనంగా శాలువాలతో సన్మానించినారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ దాతల సహకారంతో గ్రామంలో గౌడ కులస్తుల ఐక్యతతో శ్రీ కంఠమహేశ్వర సురమాంబ దేవాలయం నిర్మించడం శుభసూచకమని దేవాలయ అభివృద్ధి కొరకు మునుముందు సహకరిస్తానని ఆయన దేవాలయ కమిటీకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మేకపోతుల వెంకటేశ్వర్లు, దేవాలయ వైస్ చైర్మన్ మేకపోతుల నవీన్, కోశాధికారులు గుడిపూరి సైదులు, మేకపోతుల సైదులు(ఎల్ఐసి), కృష్ణ, పిచ్చయ్య, సీతరాములు తదితరులు పాల్గొన్నారు.



గీత కార్మికునికి పరామర్శ

నవతెలంగాణ-కోదాడరూరల్

మేళ్లచెరువు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన దాసు లక్ష్మీనారాయణ తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా జారి కిందపడి గాయాల పాలై పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా కౌండిన్య గౌడ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్ శనివారం పరామర్శించి మాట్లాడారు. రాష్ట్ర పౌరసరఫరాలు నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో గాయపడ్డ గీత కార్మికుడికి ప్రభుత్వం ద్వారా వచ్చే ఎక్స్‌గ్రేషియా త్వరలో ఇప్పించేందుకు కృషి చేస్తానని కేఎల్ఎన్ ప్రసాద్ తెలిపారు. కుటుంబాన్ని అండగా ఉంటామని మెడికల్ ఖర్చులకు వెంటనే 15 వేల రూపాయలు వెంటనే ఇప్పిస్తానని కే ఎల్ ఎన్ తెలిపారు. ఆయన వెంట గౌడ సంఘ ముఖ్యులు శేషం శ్రీనివాస్, గాజుల వెంకటేశ్వర్లు, దాసు వీరాంజనేయులు, దాసు సైదులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన చింతబాబు

- 6 గ్యారంటీ పథకాలతో దళితుల జీవితాల్లో వెలుగులు



నవతెలంగాణ కోదాడరూరల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీ హిల్స్‌లోని వారి నివాసంలో పట్టణానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ సభ్యులు చింతాబాబు మాదిగ మర్యాదపూర్వకంగా శనివారం కలిసి వారికి దళితుల పక్షాన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు అద్భుతంగా ఉన్నాయని దళితులు అందరికీ ఈ పథకాలతో లబ్ది చేకూరుతుందని వారి దృష్టికి తీసుకువెళ్లారు. భవిష్యత్తులో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేసి దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రిని కోరారు.



సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలి

నవతెలంగాణ-నాగారం

భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం అన్నారు. శనివారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు గుణపాఠం చెప్పాలంటే సీపీఐ(ఎం) అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు సూచించారు. ప్రజలు తమ అమూల్యమైన ఓటును సీపీఐ(ఎం)కు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా సహాయక కార్యదర్శి దేవరకొండ యాదగిరి పార్టీ నాయకులు గుడిపూడి వెంకటేశ్వర్లు కండె బిక్షం తదితరులు పాల్గొన్నారు.

కోదండ రామాలయ ప్రతిష్టకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఆహ్వానం



నవతెలంగాణ -నేరేడుచర్ల

పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయ ప్రతిష్టా మహోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కెప్టెన్ నలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి. కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి లనుఆలయ కమిటీ శనివారం ఆహ్వానించింది. ఈనెల 19, 20, 21 తేదీలలో అంగరంగ వైభవంగా నిర్వహించే ఆలయంలో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన , శ్రీరామ కళ్యాణ మహోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంక రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, అలక సైదిరెడ్డి లతో కలిసి ఆలయ కమిటీ సభ్యులు కొణతం సత్యనారాయణ రెడ్డి, రాచకొండ రామ మోహన్ రావు, పులిజాల రమణారావు, గోళ్ళ సుధాకర్ లు హైదరాబాదులోని మంత్రి నివాసంలో కలసి ఆహ్వాన పత్రం అందజేశారు.

మునగాలలో పోలీసుల కవాతు



నవతెలంగాణ-మునగాల

రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శనివారం మండలంలోని అత్యంత సమస్యాత్మక గ్రామాల్లో సెంట్రల్ ఫోర్స్ సిబ్బందితో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా మునగాల, ఆకుపాముల, తాడువాయి గ్రామాలలో కవాతు చేశారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునగాల సిఐడి రామకృష్ణారెడ్డి, ఎస్సై బి. అంజిరెడ్డి పోలీసులు పాల్గొన్నారు.



సామాజిక ఉద్యమాలకు ఆర్థిక సహకారాన్ని అందించండి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ -సూర్యాపేట

బీటీఆర్, జ్యోతి రావుపూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో జరిగే సామజిక ఉద్యమాలకు చేయూత నివ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. సామాజిక ఉద్యమ నిర్మాణంకోసం శనివారం స్థానిక బస్టాండ్‌లో ఆర్టీసీ ఉద్యోగుల నుండి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక, వర్గ వివక్ష పై అనేక పోరాటాలు చేసి చైతన్య పరిచిన జ్యోతి పూలే, అంబేద్కర్, బీటీ రణదివే లను స్ఫూర్తిగా తీసుకొని రానున్న కాలంలో కుల మతాలకు అతీతంగా సామాజిక పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. దేశం లో గతంలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యంగా విలువలను పాతర వేసి మనుధర్మ చట్టాలను తెచ్చేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు. 370 పార్లమెంట్ సీట్లు వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చి మనువాద రాజ్యాంగాన్ని తీసుక వస్తామని బీజేపీ చెప్పడం చూస్తే ఈ దేశాన్ని మరో మత రాజ్యాంగాన్ని తీసుక వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు, బత్తుల సుధాకర్, రజిత, స్వరూప, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ జాగ్రత్తలపై అవగాహన



నవతెలంగాణ- తుంగతుర్తి

మండలంలోని రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో, పోలీస్ స్టేషన్లో, ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శనివారం ఆరోగ్య విస్తరణ అధికారి సముద్రాల సూరి అవగాహన కల్పించారు. అధిక సమయం ఎండలో తిరగడం వల్ల శరీరంలో నీరు ఖనిజ లవణాలు తగ్గి వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. వడదెబ్బ తగిలినట్లయితే తీవ్రమైన జ్వరము, తలనొప్పి, తల తిప్పడం, వికారం, వాంతులు రావడం, చర్మం పొడిగా మారడం, నీళ్ల విరోచనాలు, నాలుక పిడుచ కట్టుకపోవడం లాంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. ఈ వడదెబ్బ అనేది ఎక్కువగా చిన్నపిల్లలకు, వయసు పైబడిన వారికి వస్తుందని తెలిపారు. ఎక్కువ సమయం ఎండలో తిరగకుండా ఉండడం, రైతులు, వ్యవసాయ ఉపాధి హామీ కూలీలు మధ్యాహ్నం 12 గంటల నుండి 5 గంటల వరకు విశ్రాంతి తీసుకోవాలి అన్నారు. తప్పనిసరిగా ఎండలో బయటకు వెళ్లాల్సివస్తే వెళ్లేటప్పుడు లేత రంగు వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలని, ఎండ నుండి రక్షణ పొందేందుకు కూలింగ్ గ్లాస్ గొడుగు టోపీ వాడాలని సూచించారు. నీటితోపాటు ఓ ఆర్ ఎస్, మజ్జిగ, కొబ్బరి నీళ్ళు, పండ్ల రసాలు, ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడకు చేర్పించి శరీరానికి బాగా గాలి తగిలేలా చూడాలన్నారు. శరీరం యొక్క ఉష్ణోగ్రత తగ్గే వరకు చల్లటి నీటిలో బట్టను ముంచి శరీరానికి బాగా అద్దాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య, హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమన్న, లకావత్ యాదగిరి, వెలుగు సిసి గడ్డం గిరి, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, రైతులు, హాస్టల్ ఆరోగ్య సిబ్బంది సరిత, కళ్యాణి, వసంత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఐదో అదనపు జిల్లా కోర్టు జడ్జిగారి కోర్టులో
: మిర్యాలగూడ వద్ద
ఈపి నెం : 71/2021
ఎఆర్‌బి నెం : 213/2020

వీరి మధ్య..
మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మిర్యాలగూడ బ్రాంచ్ ......డి.హెచ్.ఆర్
మరియు
గుమ్మడవెల్లి వెంకన్న, తండ్రి : గురువయ్య, వయస్సు: సుమారు 54 ఏళ్లు, వృత్తి : వ్యాపారం, ఆర్/ఓ.ఇంటి నెం: 11-54/4/1, మెయిన్ రోడ్డు, మహీంద్ర షోరూం సమీపంలో, నేరేడుచర్ల, సూర్యాపేట జిల్లా. రెండో చిరునామా: ఇంటి నెం. 5-199/2, నేరేడుచర్ల, సూర్యాపేట జిల్లా.
..... జె.డి.ఆర్‌నెం:01

పైన పేర్కొనబడిన ఈ.పి.లో మీరు జె.డి.ఆర్. నెం:1గా ఉన్నారు. మీ నుండి డబ్బులు రాబట్టుటకై డి.హెచ్.ఆర్. కంపెనీవారు అమలు దరఖాస్తు(ఈ.పి) వేసి ఉన్నారు. సదరు కేసులో ఎన్నిసార్లు కోర్టు ద్వారా ఈ.పి. సేల్ నోటీస్ పంపినను మీకు ముట్టుట లేదు. కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా.. ఇట్టి కేసు వాయిదా తేది : 23.04.2024 నాడు కలదు. కావున మీరు ఈ తేదీ లోపుగానీ, అదేరోజుగానీ, మీరుగానీ, మీ తరఫున న్యాయవాది ద్వారా గానీ, పై కోర్టులో ఉదయం గం. 10.30 ని.లకు హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో ఇట్టి కేసు మీ యొక్క పరోక్షంలో తీర్మానించబడును అని తెలియజేస్తున్నాను.

(కోర్టువారి అనుమతితో)
తేది : 14.04.2024
స్థలం : మిర్యాలగూడ
ఇట్లు
పి. ఆంజనేయులు
న్యాయవాది,
మిర్యాలగూడ, నల్లగొండజిల్లా,
సెల్ : 9985342200.

ధాన్యానికి క్వింటాకు బోనస్ రూ.500 చెల్లించాలి



నవతెలంగాణ- తుంగతుర్తి

అబద్ధపు 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని బండరామారం గ్రామంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామ కమిటీ సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ మేరకు నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు తీవ్ర వ్యతిరేక భావం ఏర్పడిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు పరచడంలో విఫలమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ధాన్యానికి క్వింటాకు అదనంగా రూ.500 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేష్ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు వీరబోయిన రమేష్, మాజీ సర్పంచులు గడ్డం ఉప్పలయ్య, ఆకారపు సైదులు, నాయకులు సైదులు, సోమ నరసయ్య, వెంకన్న, బక్కయ్య, నరేష్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు బ్యూటీషియన్‌లో శిక్షణ

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో మహిళలకు బ్యూటీషియన్ లో నెల రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు ప్రోగ్రాం నిర్వాకురాలు శ్రీలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉర్వి విక్రమ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ప్రోగ్రాం ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కేవలం వెయ్యి రూపాయల ఫీ తీసుకొని మే 10 నుండి జూన్ 10 వరకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ప్రధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల మహిళలు ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ ఫోటో పంపి దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు 9966846111 ను సాయంత్రం 4 గంటల నుండి 9 గంటల వరకు సంప్రదించాలని కోరారు.

అనురాధను పరామర్శించిన ప్రీతం

తుంగతుర్తి: సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు తండ్రి రాపోలు నరసయ్య ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నాగరిగారి ప్రీతం, కాంగ్రెస్ జిల్లాఅధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి మండలంలోని కొత్తగూడెం గ్రామంలోని వ్యవసాయక్షేత్రంలో అనురాధను పరామర్శించారు. నర్సయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, పెండెం రామ్మూర్తి, పెద్దబోయిన అజయ్ కుమార్, కొండ రాజు, తుంగతుర్తి పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బైరు చిరంజీవి, అన్నారం గ్రామం మాజీ సర్పంచ్ మిట్టగడుపుల అనోక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న , తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

నవతెలంగాణ-మఠంపల్లి

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందిన ఘటన మండలంలోని రఘునాథపాలెం గ్రామ శివరులో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింత్రియాల గ్రామానికి చెందిన చెడపంగు కృష్ణయ్య అతని కొడుకు పవన్ కుమార్(9)ను మోటార్ సైకిల్‌పై ఎక్కించుకుని మట్టంపల్లి నుండి చింత్రియాల గ్రామానికి వెళ్ళుచుండగా ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీకొట్టడంతో బాలుడు అక్కడికక్కడే మృతిచెందాడని తండ్రికి స్వల్ప గాయాలయ్యాయని తెలిపారు. టిప్పర్ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి మోటార్ సైకిల్‌కు ఎదురుగా ఢీకొట్టడంతోనే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు.

ఆదివాసుల అభివృద్ధి కోసం కృషి చేయాలి



నవతెలంగాణ-రాజాపేట

ఆదివాసుల అభివృద్ధి హక్కుల కోసం కృషి చేయాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వాలువాయి ఉష కిరణ్ అన్నారు. హైదరాబాద్ నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా కుతాటి గంగాధర్‌ని నియమించారు. ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అట్టడుగుల నివసిస్తున్న ఆదివాసీల హక్కులకై పోరాడి వారి సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీను అశ్విని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-రాజపేట

భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను నేడు (14వ తేదీన) రాజపేట మండల కేంద్రంలో, మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు మహనీయుల ఉత్సవ కమిటీ సెక్రటరీ జనరల్ ఇంజ మహేష్ మాదిగ శనివారం అన్నారు. ఉదయం 10 గంటలకు, అంబేద్కర్ ఫోటోకు నివాళి అర్పించి, 12 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని అఖిలపక్ష నాయకులు, బహుజన వాదులు, పూలే అంబేద్కర్ ఆశయాల సాధకులు, అన్ని కుల సంఘాలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బీజేపీ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ చట్టం ఉండదు

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య

నవతెలంగాణ-వలిగొండ రూరల్

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ చట్టం ఉండదని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య అన్నారు. మండలంలోని పులిగిల్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన శనివారం పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్మికులను ఉద్దేశించే మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ చట్టం రద్దు చేస్తారని, అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం నిధులు కుదిస్తూ చట్టాన్ని నీరుగార్చే విధంగా ఉపాధి హామీ చట్టం లేకుండా చేయడం కోసం అనేక మార్పులు చేర్పులు ఉపాధి హామీలో తీసుకురావడం జరిగిందన్నారు. కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించడం మూలంగా ఉపాధి కార్మికులు పనిచేసిన వాటికి పెద్ద ఎత్తున బకాయిలు ఉన్నాయని గుర్తు చేశారు. గత సంవత్సరంతో పాటు ఈ సంవత్సరం పనిచేసిన కార్మికులకు ఆరేడు వారాల బిల్లులు రాకపోవడం



మూలంగా కూలీలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. ఈ చట్టం నిలబడాలంటే తిరిగి పార్లమెంట్లో వామపక్ష ఎంపీల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసమే వ్యవసాయ కార్మికులంతా భువనగిరి సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌కు ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. పనిచేసే చోట నీడ, నీరు, ప్రైమరీ చికిత్స కోసం మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీలకు అనుమతిస్తూ 1894 జీవోను తీసుకురావడం అని జరిగింది. కానీ పని చేసే చోట ఎక్కడ కూడా కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారు. పంచాయతీ కార్యదర్శుల మీద చర్య తీసుకోవలసిన అవసరం ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏప్రిల్ ఒకటి నుండి 300 రూపాయలు కూలి ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని కానీ ఎండలో పనిచేస్తున్న కూలీలకు రోజుకు రూ.150కి మించి రావటం లేదని కరువును తీవ్రమైన ఎండలను దృష్టిలో పెట్టుకొని చట్టం వచ్చినటువంటి నేటి వరకు రెగ్యులర్ గా పని చేస్తున్న కార్మికులకు కొలతలు లేకుండా 300 రూపాయల కూలిని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి, మండల ఉపాధ్యక్షులు వేముల అమరెందర్, మండల కమిటీ సభ్యులు బొడ్డు రాములు, దొడ్డి యాదగిరి, వేముల ముత్తయ్య, కూలీలు లక్ష్మమ్మ,నర్సింహ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల వారధి జహంగీర్‌ను గెలిపించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి



పేదల పెన్నిధి, పోరాటాల వారధి ఎండి. జహంగీర్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి మండల పరిధిలోని హన్మాపురం మదిర గ్రామం కుర్మగూడెంలో జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ పది ఏండ్ల బీజేపీ పాలనలో కాంగ్రెస్ చేపట్టిన ప్రైవేటీకరణ విధానాలను దుండుడుకుగా అమలు చేస్తూ అంబానీ, అదాని వంటి కుబేరులను పెంచి పోషిస్తు మరింత ధనవంతులుగా తయారుచేసి పేదలను మరింత పేదలుగా తయారు చేసిందని విమర్శించారు. ప్రజలు రోజు వాడుకునే సరుకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజల బతుకులతో ఈ పదేళ్ల నుండి చెలగాటమాడారని ఆవేదన వెలిబుచ్చారు. చదువుకున్న యువతీ యువకులకు ఏడాదికి రెండు కోట్ల కొలువులు ఇస్తామని ప్రగల్బాలు పలికి ఒక్కరికి ఉద్యోగం ఇవ్వకుండా నిరుద్యోగుల ఉసురు పోసుకుందని అన్నారు. ఉన్న కాస్త ఉద్యోగాలు ప్రభుత్వ రంగం ఉంటే ప్రభుత్వ రంగాన్ని మొత్తం ప్రైవేటుపరం చేసి కాస్తో కూస్తో ఉపయోగపడుతున్న రిజర్వేషన్లు కూడా లేకుండా చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. పదిఏండ్ల బిజెపి పాలనలో మహిళలపైనా లైంగిక దాడులు, దళితులపైన కుల దురంకార హత్యలు, అభ్యుదయ వాదుల మీద దాడులు పెద్ద ఎత్తున కొనసాగించిందని కొనసాగిస్తుందని అన్నారు. దేశానికి వెన్నెముక అయిన రైతులును నట్టేట ముంచడానికి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టినందుకు నల్ల చట్టాలు తీసుకొస్తే రైతాంగం తిరుగుబాటు చేసి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారని ఇలాంటి బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందుల పాలౌవుతారని అందుకే బిజెపిని చిత్తుగా ఓడించాలని, ఈ నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారం కావాలంటే కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్‌ను ఓడించి ప్రజల పక్షాన గత 35 సంవత్సరాలుగా పోరాటాలు నిర్వహిస్తున్న జహంగీర్ గారి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలని నర్సింహ్మ కోరినారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, గ్రామ శాఖ కార్యదర్శి మోటె ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ దయ్యాల లక్ష్మి, సీపీఐ(ఎం) గ్రామ శాఖ నాయకులు తోటకూర గణేష్, దయ్యాల మల్లేష్, తోటకూరి రాము, దయ్యాల ఉమా, ముద్దం అముర, తోటకూరి కేతమ్మ, ముద్దం బాలమ్మ, జాన లక్ష్మమ్మ పాల్గొన్నారు.

'నేటి విద్యార్థిలోకానికి జార్జిరెడ్డి ఆదర్శం'

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సాధారణ విద్యార్థిగా వచ్చి, అక్కడ జరుగుతున్న దౌర్జన్యాలకు ఎదురునిలిచి విద్యార్థులందరికీ అండగా నిలిచిన జార్జిరెడ్డి నేటి విద్యార్థిలోకానికి ఆదర్శం అని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. జార్జిరెడ్డి 52వ వర్థంతి సందర్భంగా పోచంపల్లి పట్టణ కేంద్రంలో పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో జార్జిరెడ్డి వర్థంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమంలో ప్రగతిశీల ఆలోచనలతో, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం గళం ఎత్తి, వారితో మమేకమై ఉస్మానియా విశ్వవిద్యాలయ కేంద్రంగా విద్యా రంగ సమస్యలపై, విద్యార్థి హక్కులకై, విద్యార్థులపై చేస్తున్న మూకదాడులపై తిరుగుబాటు చేసిన విద్యార్థి నాయకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి అని, జార్జిరెడ్డి ఏ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాడో వారే నేడు పాలకులుగా మారి 10 ఏళ్లుగా దేశంలో అరాచక పాలన చేస్తూ, దేశాన్ని విధ్వంసం చేసే విధంగా సంస్కరణలు చేస్తున్నారని, మరో దఫా అధికారంలోకి రావడానికి కులాల పేరిట, మతాల పేరిట చిచ్చులు పెడుతూ, దేశభక్తి పేరుతో యువతను పెడదోవ పట్టించే విధంగా పాకిస్తాన్, చైనా బూచి చూపి ఉద్వేగాలు రెచ్చగొడుతూ ఓట్లు దండుకునే కుయుక్తులు పన్నుతున్నారనీ,అసలు దేశ స్వతంత్రోద్యమంతో ఎలాంటి సంబంధం లేని ఆర్ఎస్ఎస్,బీజేపీ నేడు సినిమా రంగాన్ని తమ చేతుల్లోకి తీసుకొని అబద్ధపు కథలతో సినిమాలు తీసి, అదే నిజమైన చరిత్రగా, బ్రిటీష్ వారి బూట్లు తుడిచిన వారిని దేశభక్తులుగా చూపెడుతూ ప్రజల్ని పక్కదారి పట్టిస్తున్నారని, దేశంలోని విద్యారంగాన్ని విధ్వంసం చేయడానికి నూతన జాతీయ విద్యా విధానం 2020 ని తీసుకొచ్చారనీ, దేశంలో మోడీ షా సాగిస్తున్న అరాచక పాలనకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు పోచంపల్లి పట్టణ నాయకులు సూరిబాబు, సురేష్, నవీన్, హరిప్రసాద్, మోజేశ్, కళ్యాణ్, చందు, రాము, సురేష్, జైపాల్, అరవింద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఫంక్షన్ హాల్లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకొరకై ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అప్పుల ఊబిలో ముంచిన బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు కాకతప్పదని అన్నారు. తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాకారాన్ని నెరవేర్చిన సోనియమ్మకు మనమంతా ఋణపడి ఉండాలని సూచించారు. నూతన ప్రభుత్వంలో ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలు చేసుకున్నామని త్వరలో మిగిలిన ఒక్క గ్యారెంటీని కూడా అమలు చేస్తామన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రాబోయే పార్లమెంటు ఎన్నికలలో భువనగిరి ఎంపిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

సీఎం నిర్ణయం యువతకు గొప్పవరం

- స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీగా రామానంద తీర్థ సంస్థ అప్ గ్రేడ్
- త్వరలో 30 లక్షల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- రామానంద తీర్థ సంస్థను సందర్శించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి చిన్నారెడ్డి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీగా రామనంద తీర్థ సంస్థ అప్డేట్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 లక్షల మందికి యువతకు ఉద్యోగ అవకాశాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం యువతకు గొప్ప వరం అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి అన్నారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి శివారులోని జలాల్ పూర్ గ్రామంలో ఉన్న రామానంద తీర్థ గ్రామీణ సంస్థను చిన్నారెడ్డి సందర్శించారు. సంస్థ ప్రాంగణం అంతా కలియ తిరిగి శిక్షణా కార్యక్రమాలు, ప్రయోగశాలలు, తరగతి గదులు, విద్యార్థుల హాస్టల్ గదులను చిన్నారెడ్డి నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి ఆ సంస్థ డైరెక్టర్ లక్ష్మీ సహా సిబ్బందితో సమావేశమయ్యారు. స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీగా రామానంద తీర్థ సంస్థ అప్ గ్రేడ్ చేయాలన్న ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయం అని , యువతీ యువకులకు గొప్ప వరం అని చిన్నారెడ్డి పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉచిత శిక్షణతోపాటు స్టైఫండ్ కూడా యువతకు ఇవ్వనున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. 10 ఉమ్మడి జిల్లాల్లో స్కిల్ డెవలప్మెంట్ నోడల్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతోపాటు రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు నెలకొల్పనున్నట్లు చిన్నారెడ్డి వివరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తరువాత నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలపై తనపై పెట్టుకున్న భరోసా నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని, లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఉద్యోగ ఉపాధి కార్యాచరణ అమలులోకి వస్తుందని చిన్నారెడ్డి వివరించారు. అర్బన్, రూరల్ వారీగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే అనేక స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు అందుబాటులో వస్తాయని చిన్నారెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయానికి అనుగుణంగా రామానంద తీర్థ సంస్థలో సౌకర్యాలపై చిన్నారెడ్డి ఆరా తీశారు.100 ఎకరాల స్థలంతోపాటు మెరుగైన వసతులు ఉన్నట్లు చిన్నారెడ్డి గమనించారు. యూనివర్సిటీ స్థాయి కోసం మరిన్ని సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై పి మల్లయ్య



నవతెలంగాణ-రామన్నపేట

గత కొద్ది రోజులుగా మండలం చుట్టు ప్రక్కల భువనగిరి వైపు రాత్రి వేళల్లో దొంగలు తిరుగుతూ దొంగతనాలు చేస్తున్నారనీ, దొంగలు ఆరుబయట నిద్రిస్తున్న మహిళల మెడలో నుండి ఆభరణాలను దొంగిలిస్తున్నందున రామన్నపేట మండలలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై పి మల్లయ్య తెలిపారు. ఎవరు కూడా ఆరుబయట నిద్రించవద్దని, ఒకవేళ అలా నిద్రించాల్సి వస్తే మీ ఆభరణాలు తీసి బీరువాలో కాకుండా మీకు గుర్తుండే ప్లేస్‌లో భద్రపరుచుకోగలని ఆయన సూచించారు. ప్రజలు విలువైన బంగారు ఆభరణాలు, డబ్బులను జాగ్రత్తపరుచుకోగలన్నారు. దొంగలు తాళం వేసిన పిల్లనే టార్గెట్ చేస్తే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అత్యవసరంగా ఇంటికి తాళం వేసి ఎటైనా వెళ్లాల్సి వస్తే తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇంట్లో ఒక లైట్ వెలిగేలా చూసుకోవలన్నారు. మీ విలువైన వస్తువులను(బంగారం, డబ్బులు) ఎట్టి పరిస్థితుల్లోనూ బీరువాలో పెట్టుకోరాదని, పొలం పనులకు ఒంటరిగా వెళ్ళే మహిళలు మెడలో బంగారం ధరించరాదన్నారు. అపరిచితులు ఎవరైనా కనిపిస్తే, అనుమానస్పదంగా ఉన్నట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. 100కు కానీ 8712662487కు కానీ ఫోన్ చేసి తెలపాలన్నారు.



జహంగీర్‌ను గెలిపించి నియోజకవర్గాన్ని పునర్‌నిర్మించుకుందాం

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గాదె నరేందర్

నవతెలంగాణ-రామన్నపేట

భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌కు అన్ని వర్గాల ప్రజలు ఓట్లు వేసి గెలిపించుకోవడం ద్వారా రామన్నపేట శాసనసభ నియోజకవర్గాన్ని పునర్ నిర్మించుకుందామని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి గాదె నరేందర్ అన్నారు. రామన్నపేట పట్టణ కేంద్రంలో పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ ప్రాంత ప్రజల పక్షాన ముప్పై సంవత్సరాలుగా నిరాటంకంగా ఉద్యమిస్తున్న జహంగీర్ ను పార్లమెంటుకు పంపించాలన్నారు. రామన్నపేట గతంలో పాత నియోజకవర్గంగా ఉండి ప్రస్తుతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదన్నారు. పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా దర్శనమిస్తుందన్నారు. జహంగీర్ ను గెలిపిస్తే రామన్నపేట నియోజకవర్గాన్ని పునర్నిర్మిస్తారని, ఈ ప్రాంత ప్రజల సమస్యలు రూపుమాపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటి సభ్యులు మామిడి వెంకట్ రెడ్డి, కందుల హనుమంతు, బావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు, నాయకులు బావండ్లపల్లి సత్యం, బోళ్ళ వెంకన్న, కుందూరు వెంకటేశ్వర్లు, బాబు చారి, గంజి అశోక్, రాసాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవంలో జెడ్పీ చైర్మెన్, ఎమ్మెల్యే

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

మండలంలోని ధర్మారెడ్డి పల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర సహిత శ్రీ అన్నపూర్ణసమేత విశ్వేశ్వరస్వామి దేవాలయం ప్రారంబోత్సవంలో జడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి మల్లేష్ యాదవ్, బీజేపీ అభ్యర్థి బూరనర్సయ్య గౌడ్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యజ్ఞం ధ్వజస్తంభం స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో సామ మధుసూదన్ రెడ్డి సామ రవీందర్ రెడ్డిసామ మోహన్ రెడ్డి సూరి వెంకటేశం గౌడ్ కాటంరాజు గ్రామ ప్రముఖులు అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్, జెడ్పీటీసీ కోట పుష్పలతా మల్లారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేశం ఎంపీటీసీ బత్తుల మాధవి, శ్రీశైలం.మరి నర్సింహారెడ్డి జగన్ రెడ్డి గ్రామ ప్రముఖులు ప్రజలు దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్

నవతెలంగాణ-రామన్నపేట

భారత రాజ్యాంగంలోని హక్కులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ప్రదీప్ కోరారు. మండలంలోని జనంపల్లి గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలలో, స్థానిక కళాశాలలో శనివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు బాలికలకు చదవుకునే అవకాశం లేదని, స్వాతంత్రానంతరం భారత రాజ్యాంగంలో కల్పించిన ప్రాథమిక హక్కుల ప్రకారం ప్రతి భారతీయుడు చదువుకునే అవకాశం కల్పించారని ఆయన తెలిపారు. బాలికలు చదువు తప్ప మరే ఆలోచన లేకుండా భవిష్యత్తును నిర్ణయించుకోవాలని ఆయన సూచించారు. నేటి విద్యార్థులు, యువత ఆన్ లైన్ లో అవసరం లేని వాటి జోలికి వెళ్ళి, జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్. చందన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే పుస్తకాలతో పాటు దేశ నాయకులు జీవిత చరిత్రను, కరెంట్ ఎఫైర్స్, జనరల్ నాలెడ్జ్ లాంటి పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ చెప్పినట్లు కలలు కనండి, ఆ కాలంలోనే నిజం చేసుకోండని ఆమె విద్యార్థులను కోరారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం డి మజీద్, వైస్ ప్రెసిడెంట్ లింగయ్య, ప్యానల్, రిటైనర్ న్యాయవాదులు మామిడి వెంకట్ రెడ్డి, దంతూరి సత్తయ్య, డేవిడ్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు స్వామి, సీనియర్ న్యాయవాది పొల్వంచ జగతయ్య, బార్ అసోసియేషన్ కల్చరల్ కార్యదర్శి సుక్క శ్రావణ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేష్, పాఠశాల, కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ స్మిత, మండల న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది సాయిదీప్ , కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ హక్కులు, పాఠశాలల బలోపేతం రెండు కండ్లు

- తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్

నవతెలంగాణ-రామన్నపేట

ఉపాధ్యాయుల హక్కుల సాధన, సంక్షేమం కోసమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌కు రెండు కళ్ళు అని యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో టీఎస్‌యూటీఎఫ్ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ నిర్వహించి, అనంతర మహనీయుల మాసం సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్ముల సేవలు మరువలేనివని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి వి.శ్రీధర్ అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం వారు చేసిన పోరాటాలు ఆదర్శనీయమని జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, ఉపాధ్యాయులు జనపాల కిషన్, చైతన్య భారతి, శ్రీనివాస్, ఎమ్మార్సీ సిబ్బంది భిక్షం, విజయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిద్రిస్తున్న మహిళ మెడలో నుంచి ఆభరణాలు చోరీ

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)



తన ఇంటి డాబాపై నిద్రిస్తున్న ఓ మహిళ మెడలో నుంచి ఆరు తులాల బంగారు ఆభరణాలు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన ఘటన శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మేకపోతుల స్వామి హైదరాబాదులో హెడ్‌కానిస్టేబుల్ ఉద్యోగం చేస్తూ నివాసం ఉంటున్నారు. తనబంధువుల ఇంట్లో నిర్వహించే పండుగకు స్వామి తన భార్యా, ఇద్దరు పిల్లలతో కలిసి పండుగకు హాజరయ్యి, తిరిగి రాత్రి 9 గంటలకు ఇంటికి వచ్చిన వారు స్వామి భార్య నర్మదా, తల్లి ధనమ్మ ఇద్దరు పిల్లలు కలిసి నలుగురు ఇంటిడాబాపై నిద్రిస్తుండగా నర్మదామెడలో ఉన్నటువంటి 3 తులాల బంగారు పుస్తెలతాడు, 3 తులాల బంగారపు నల్లపూసలదండలను దొంగలు అపరిచారని తెలిపారు. తన భార్య మెడలో నుంచి బంగారు ఆభరణాలు దొంగలించారని స్వామి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి స్థానిక ఎస్సై నాగరాజు ఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్ల డాబాలపైన, ఆరుబయట నిద్రిస్తున్నప్పుడు ప్రజలు తమ విలువైన వస్తు ఆభరణాలను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని, గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు తిరుగుతుంటే స్థానిక పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని ఏసిపి మధుసూదన్ రెడ్డి తెలిపారు.



పాఠశాలలో మౌలిక వసతుల పనులను ప్రారంభించాలి

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థులకు సమస్యలు కలగకుండా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఏప్రిల్ 15 నుంచి మౌలిక వసతుల పనులను వెంటనే ప్రారంభించాలని ఎంపీడీవో ఎండి నిరంజన్ వలి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల చైర్మన్‌ల, ప్రధానోపాధ్యాయుల (కన్వీనర్లు) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలల, బాలికలకు నూతన మూత్రశాలల నిర్మాణం, మేజర్, మైనర్ రిపేర్ పనులను పూర్తి చేయాలని ఆయన తెలిపారు. పాఠశాలలోని రిపేరు పనులు చేయడానికి 25 వేల రూపాయల వరకు పనులు చేయడానికి కమిటీలకు అనుమతులు ఉన్నాయని, లక్ష వరకు పనులు చేయాలంటే ఎంపీడీవో, లక్ష పైన మరమత్ పనులు చేయాలంటే కలెక్టర్ అనుమతులు తీసుకొని పనులను చేయాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఎస్‌ఓ డి.స్వామి, ఏపీఎం, కె.పక్కీరయ్యా, ఏఈ కే.ధనలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు అరవిందరాయుడు, డి వెంకన్న, కె రమేష్, నరసయ్య, ఏపిపిసి కమిటీల చైర్మన్లు, విబికేలు తదితరులు పాల్గొన్నారు.

25 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ -చింతపల్లి



మండలకేంద్రంలో శనివారం వాహనాల్లో తనిఖీలో భాగంగా అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్టు ఎస్సై బి.యాదయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... చింతపల్లి మండల శివారులో వాహన తనిఖీ చేస్తుండగా బొలెరో వాహనాన్ని పట్టుకున్నారు. విచారించగా నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం, బుద్ధవానిపల్లి చెందిన జనిగేలా ఆంజనేయులు ,ఎడ్ల తిరుపతి లను పట్టుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

సుదర్శన్‌ను పరామర్శించిన నాగార్జున రెడ్డి

నవతెలంగాణ -తుంగతుర్తి



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లా సుదర్శన్ ఇటీవల అనారోగ్యం కారణంగా మండల పరిధిలోని అన్నారం గ్రామంలో తన వ్యవసాయ క్షేత్రంలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. శనివారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దండే వెంకట్ రెడ్డి, పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,నూతనకల్ మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మహనీయుల ఆలోచనలను...

కనుమరుగు చేస్తున్న పాలకులు

- బీజేపీ పాలనలో దళితులపై పెరిగిన దాడులు
- బీజేపీ చెర నుండి రాజ్యంగాన్ని కాపాడుకోవాలి
- అంబటి నాగయ్య సామాజిక విశ్లేషకులు విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు

నవతెలంగాణ- నల్లగొండటౌన్



సామాజిక సాంస్కృతిక విప్లవాలకు నాంది పలికిన మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను పాలకులు కనుమరుగు చేస్తున్నారని విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య అన్నారు. మహనీయుల జయంతులను పురస్కరించుకొని కేవీపీఎస్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ ట్రస్ట్ భవన్‌లో మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని కార్డియాలజీ డాక్టర్ పగిళ్ల ధరణిధర్ ప్రారంభించారు. నల్లగొండ ప్రభుత్వ దవాఖాన రక్తనిధి కేంద్రానికి దాతల ద్వారా సేకరించారు. అనంతరం "77 ఏండ్ల స్వతంత్ర భారతం దళితుల స్థితిగతుల' అనే అంశంపై జరిగిన సదస్సుకు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ ఈ దేశంలో వెనుకబడిన దళితులకు,ఆదివాసులకు,ప్రత్యేకమైన హక్కులు కావాలని పూలే, అంబేద్కర్ లాంటి మహనీయులు కొట్లాడితే వారి హక్కులనే కాలరాయడమే టార్గెట్ గా పెట్టుకొని బీజేపీ పాలిస్తుందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన పదేళ్ల కాలంలో దళితుల పైన ఆదివాసీల పైన దాడులు తీవ్రతరమయ్యాయని నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో నివేదికలే స్పష్టం చేస్తున్నాయన్నారు.దేశంలో పెరిగిపోయిన నిరుద్యోగిత, పౌష్టికాహార లోపం, పెరిగిన శిశు మరణాల రేటు దళితుల స్థితిగతులను తెలియజేస్తున్నాయన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా కాస్తో కూస్తో హక్కులను చైతన్యాన్ని పొందిన ఆదివాసి దళిత గిరిజనుల పట్ల పాలకులు వివక్ష చూపుతున్నారన్నారు. భారత రాజ్యాంగం స్థానంలో మనుధర్మ రాజ్యాంగాన్ని తేవడానికి బీజేపీ ప్రభుత్వం అనేక కుటిల ప్రయత్నాలు చేస్తుందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాకుండా నిలువరించాల్సిన బాధ్యత ఆదివాసి, దళిత, గిరిజన సమాజంపై ఉందన్నారు.అసంఘటిత రంగంలో కార్మికులంతా దళిత బలహీన వర్గాలేనని వారి హక్కులను సమూలంగా తొలగించేందుకు బీజేపీ ప్రభుత్వం కొత్త కార్మిక చట్టాలను తీసుకొచ్చి కార్పొరేట్ శక్తులకు లాభాలను చేకూరుస్తుందన్నారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడగు నాగార్జున మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత దళిత ఆదివాసి బహుజన సమాజంపై ఉందన్నారు. అందులో భాగంగానే కేవీపీఎస్ ప్రతి ఏటా పూలే, అంబేద్కర్ జన జాతర నిర్వహించడంతోపాటు భిన్న రూపాలలో మానీయుల స్ఫూర్తిని సమాజంలోకి తీసుకుపోతుంధన్నారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమిడాల పరుషరాములు,బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు,ప్రముఖ అడ్వకేట్ దర్శనం నరసింహ,విద్యావంతులు వేదిక జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు,ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన గౌడ్, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి,మాల మహానాడు రాష్ట్ర నాయకుడు అద్దంకి రవీందర్,ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్,ఎంవిఎన్ ట్రస్ట్ కార్యదర్శి పుచ్చకాయల నర్సిరెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్ల మహేష్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్,అభిలాష్ చారిటబుల్ ఫౌండేషన్‌చైర్మెన్ పేరుకే అభిలాష్,ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండా అనురాధ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు సైదులు, చాకలి ఐలమ్మ ట్రస్ట్ బాధ్యులు బొల్లెపల్లి మంజుల,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొడిరెక్క మల్లన్న,గాదే నరసింహ, బొల్లు రవీందర్ కుమార్, పెరికే విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గురుకుల పాఠశాలలో ...

20 మందికి అస్వస్థత

ఐదుగురిని హైదరాబాద్‌కు తరలింపు

కలుషిత ఆహారమే కారణమంటున్న వైద్యులు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి ప్రభుత్వ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని 20 మంది విద్యార్థులు శనివారం అస్వస్థత గురయ్యారు. వారిని హుటాహుటిన తెల్లవారుజామున భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అందులో ఐదుగురి తీవ్ర అస్వస్థతకు గురికావడంతో హైదరాబాద్‌కు తరలించారు. రాత్రి తిన్న ఆహారమే కారణమని పేర్కొంటున్నారు. గురుకుల పాఠశాలకు చెందిన టీ కార్తిక్, ఎం శ్రీవత్సవ, ఏ అజయ్, బి భవిష్, అజయ్, పి రిషిత్, ఎం జస్వంత్, పి జస్వంతులు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తెల్లవారుజామున 4 గంటల 30 నిమిషాలకు ఒక విద్యార్థి వాంతులు, విరోచనాలు చేసుకోవడంతో ఆసుపత్రిలో చేర్చారు. 6 గంటల 30 నిమిషాలకు మరో విద్యార్థి కడుపునొప్పి అంటూ బాధ పడ్డాడు. దీంతో ఇద్దరిని చేర్పించిన తర్వాత ఉదయం 11 గంటలకు మరో ఆరుగురు విరోచనాలు కడుపు నొప్పితో బాధపడుతుండడంతో వారిని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మరో ఐదుగురు విద్యార్థులకు తీవ్రఅస్వస్థతకు గురి కావడంతో హైదరాబాద్‌కు తరలించారు. కలుషిత ఆహారం తీసుకోవడంతోటే కడుపునొప్పి విరోచనాలు అయినట్లు డాక్టర్లు తెలిపారు. మిగతా విద్యార్థులను డాక్టర్ల పర్యవేక్షణలో పెట్టారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు విద్యార్థుల పరిస్థితిని తెలుసుకొని ఆరా తీశారు. మెరుగైన వైద్య చికిత్స అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి కలుషిత ఆహారానికి కారణమైన వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులను పరామర్శించిన ఎండి.జహంగీర్

భువనగిరి సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో విషపు ఆహారంతిని అస్వస్థతకు గురైన విద్యార్థులను భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్‌లో విద్యార్థుల మౌలిక సదుపాయాలు లేక సరైన దృష్టి లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పౌష్టికాహారం సరిగ్గా అందించకపోవడం వల్ల అనారోగ్యం భారిన పడుతున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు హాస్టల్స్ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని వారు అన్నారు. విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని కోరారు. వీరితోపాటు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, పాల్గొన్నారు.

పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం, బూరనర్సయ్య గౌడ్

ఆస్పత్రి పాలైన విద్యార్థులను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ఏరియా ఆసుపత్రిలో పరామర్శించారు విద్యార్థుల యొక్క ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ల ద్వారా విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు కావాలంటే నిమ్స్ కు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులను భారతీయ జనతా పార్టీ భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ మరియు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ గారు విద్యార్థులను పరామర్శించి వారికి కొబ్బరి బోండాలు అందించారు.



రైతు పక్షపాతి జహంగీర్‌ను గెలిపిద్దాం

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు శోభన్ నాయక్

నవతెలంగాణ-బీబీనగర్

రైతు పక్షపాతి నిరంతరం ప్రజల మనిషి అయిన ఎండి జహంగీర్‌ని భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థిగా సుత్తె కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని మక్తనంతారం గ్రామంలో సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపు కోరుతూ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారకార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కౌలు రైతులకు హక్కులు కల్పించాలని వెట్టిచాకరి విముక్తి చేయాలని, భూమి కోసం భుక్తి కోసం జరిగిన సాయుధ పోరాటానికి బీజం పడింది భువనగిరి ప్రాంతంలోనేనని గుర్తు చేశారు. 1951 లో రక్షిత కౌలు దారి చట్టం రావడానికి, పది లక్షల ఎకరాల భూ పంపిణీ జరగడానికి, 3000 గ్రామాలలో స్వరాజ్యాలు ఏర్పడటానికి ఈ భూ పోరాటమే ప్రధానమని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలంటే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇరు పార్టీలను ప్రజలు ఓడించి గద్దెదింపాలని తెలిపారు. ప్రజల కోసం నిరంతరం పాటుపడే సిపిఎం అభ్యర్థులను పార్లమెంటుకు పంపాలని మరో మారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పార్టీ శాఖ కార్యదర్శి బాల బోయిన జంగయ్య, నాయకులు మంద కిరణ్, రవి, రాజు, ధండ బోయిన రాజు, సుజాత, దండబోయిన బాల నరసింహ, పెంటయ్య,పాల్గొన్నారు.

దేశ వినాశన బీజేపీని ఓడించండి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థుల్ని ఓడించి నిరంతరం ప్రజల కోసం పోరాడే సీపీఐ (ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఒకవైపు మతోన్మాద విధానాలు, మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి,ధరలను విపరీతంగా పెంచి ప్రజలపై తీవ్రమైన భారాలు వేస్తున్న బీజేపీకి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ తీవ్రమైన కరువుతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని కాంగ్రెస్ కు కూడా ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు, మొన్నటి వరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పరిపాలించి ప్రజల నుండి దూరమైందని నేడు మళ్లీ అధికారం నిలబెట్టుకోవడం కోసం మాయమాటలు చెబుతూ ముందుకు వస్తున్నారని వీరందరినీ ఓడించాలని కోరారు. వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై రైతులు, కార్మికులు,వ్యవసాయ కూలీల సమస్యలపై, నిరుద్యోగ సమస్యపై, పరిశ్రమల కాలుష్యంపై, మూసి జల కాలుష్యంపై, ధరల పెరుగుదలపై అనేక పోరాటాలు నడుపుతున్న సిపిఐ(ఎం)) ఎంపీ అభ్యర్థి ఎండి .జహంగీర్ కి ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు దండు రవి పాల్గొన్నారు.

విద్యుత్తు షాట్‌సర్క్యూట్‌తో వైన్ షాప్ దగ్ధం

నవతెలంగాణ -శాలిగౌరారం

శాలిగౌరారం మండల కేంద్రంలోని శ్రీదేవి వైన్స్ లో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ సర్క్యూట్ దాదాపు 5లక్షల నష్టం అయిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. .. మండల కేంద్రంలో ని గురజాల రోడ్డు లో ఉన్న శ్రీదేవి వైన్స్ (షాప్ నెంబర్ 105) లో శుక్రవారం రాత్రి 10 గంటలకు నిర్వాహకుడు బట్ట సైదులు వైన్స్ బంద్ చేసి వెళ్లిపోయారు.అర్ధరాత్రి 12 గంటలకు ఒక్కసారి గా మంటలు వ్యాపించడం తో పక్కన ఉన్న ఇంటి యజమాని కల్లూరి యల్లయ్య గమనించారు.వెంటనే వారు షాప్ నిర్వాహకులకు సమాచారం అందించారు.హుటాహుటిన వారు వచ్చి విద్యుత్ సరఫరా బంద్ చేయించారు.100 కాల్ చేశారు. స్థానికులు పెద్ద ఎత్తున వచ్చి మంటలు చల్లా ర్చడానికి ప్రయత్నం చేసినా అదుపులోకి రాకపోవడం తో నకిరేకల్ నుంచి ఫైర్ ఇంజన్ తెప్పించి మంటలు చల్లార్చారు.అప్పటికే దాదాపు విలువైన సామగ్రి దగ్ధమైంది. ఫ్రిడ్జిల వద్ద విద్యుత్ షార్ సర్క్యూట్ కావడం వల్లే షాప్ దగ్ధమైనట్లు గుర్తించారు. షాప్ దగ్ధం కావడం వల్ల షాప్ లోని దాదాపు 5 లక్షల నగదు,3 పెద్ద ఫ్రిడ్జిలు,ఇన్వెర్టరీ బ్యాటరీలు 71 కాటన్ల లిక్కర్,15 పెట్టెల బీర్లు, కౌంటర్ మిషన్, క్యాష్ కౌంటర్, 8సీసీ కెమెరాలు,3 ర్యాకులు పూర్తిగా దగ్ధమయ్యాయని షాప్ నిర్వాహకుడు బట్ట సైదులు ఠ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.సంఘటనా స్థలాన్ని ఎస్ ఐ వాసా ప్రవీణ్ కుమార్, ఎక్సైజ్ ఎస్ఐ భాను ప్రసాద్ లు పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ధాన్యం కొనుగోలులో...

అలసత్వం వహించొద్దు

- మద్దతు ధరకుకొనుగోలు చేయకపోయినా తీవ్ర పరిణామాలు తప్పవు.
- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది. 24 గంటలు దాన్యం కొనుగోలు పై మానిటరింగ్ కొనసాగుతుంది.ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు హెచ్చరించారు.సంబంధిత అధికారులతో కలిసి సూర్యాపేట మండలం ఇమాంపేట, పెన్ పహాడ్ మండల పరిధిలో పలు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వసతులపై ఆరా తీసి, ధాన్యం కొనుగోళ్ళ పై అక్కడి రైతులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 295 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ చేస్తున్నామని సమస్యలు లేకుండా ధాన్యం అమ్మకాలు సాఫీగా జరిగేందుకు, మద్దతు ధర కల్పించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టామని వివరించారు. ధాన్యం అమ్మకాలపై ఎక్కడైనా సమస్య వస్తే నివారించేందుకు కలెక్టర్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామని సమస్యలు తలెత్తితే రైతులు, నిర్వాహకులు సదరు నంబర్ ని సంప్రదించి పరిష్కారాలు పొందవచ్చని సూచించారు. రైతులను ఇబ్బంది పెట్టినా, మద్దతు ధరకు కొనుగోలు చేయకపోయినా తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు. సీజన్ ముగిసే వరకు ఎలాంటి సమస్యలు రాకుండా 24 గంటలు సెక్టర్ అధికారుల పర్యవేక్షణ ఏర్పాటు చేశామని ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా కేంద్రాల నిర్వాహకులు బాధ్యతాయుతంగా రైతులకు సేవలు అందించాలని సూచించారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని నాణ్యమైన తేమశాతం తక్కువగా ఉండే ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తరలించాలన్నారు. అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో రైతులకు అందుబాటులో టార్పిలిన్స్ కూడా ఏర్పాటు చేశామన్నారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ బిఎస్. లతా, డీఎస్ఓ మోహన్ బాబు, తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి మార్కెటింగ్ డిఎం శర్మ పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ- నల్లగొండ టౌన్



అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ చందనా దీప్తి హెచ్చరించారు. శనివారం జిల్లా టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో వివిధ కేసుల్లో ఉన్న 80మంది ముఖ్యమైన రౌడీషీటర్లను పిలిపించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా, ఇతర నేరాలకు పాల్పడకుండా ఉండాలని కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎస్పీ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలు,శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి పండుగల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ శాంతి భద్రతలకు విఘాతం పాల్పడే అవకాశమున్న పాత నేరస్థులు, రౌడీ షీటర్స్, గత ఎన్నికలలో గొడవలో సంబంధం ఉన్న వారిపై నిఘా ఏర్పాటు చేస్తూ జిల్లా పరిదిలో ఇప్పటివరకు 354 కేసులలో 693 మందిని బైండోవర్ చేశామని తెలిపారు. జిల్లా పరిధిలో రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీటర్ల కార్యకలాపాలు పోలీసుల నిఘాలో ఉన్నాయని,చట్ట వ్యతిరేక కార్యలాపాలకు పాల్పడితే చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని అన్నారు. ప్రతి ఒక్కరి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసామన్నారు. ఎవరైన బైండవర్ ను ఉల్లంఘించి మళ్ళీ నేరాలకు పాల్పడితే వారిపై ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ (పీడీ యాక్ట్) నమోదు చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. సత్ప్రవర్తనతో మెలిగే వారికి పోలీస్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, తమ పాత పద్ధతులను వదులుకొని సత్ప్రవర్తనతో మంచిగా మారి ఎలాంటి నేరాలు చేయకుండా సమాజాభివృద్ధికి దోహదా పడినట్లయితే, వారిపై ఉన్న రౌడీ సీట్లు తొలగించడానికి కృషి చేస్తామని అన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికలలో జిల్లా పరిధిలో గల రౌడీ షీటర్ లు ఎటువంటి అలజడి సృష్టించకుండా మంచి ప్రవర్తన కోసం బైండోవర్ చేస్తామన్నారు.

ఘనంగా టీఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి పాఠశాల ఆవరణలో జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ హక్కులు బాధ్యతలు రెండు ఉద్యమ నేత్రాలుగా అధ్యయనం,సామాజిక స్పృహ,లక్ష్యాలతో రాష్ట్రంలో వివిధ సేవా కార్యక్రమాలు,ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి,ప్రభుత్వం విద్యా రంగం ను బలోపేతం చేయడానికి తన వంతుగా కృషి చేస్తున్నానన్నారు.అకాల మరణం చెందిన ఉపాధ్యాయ కుటుంబాలకు కుటుంబ సంక్షేమ నిధి ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి రూ. 6లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్న సేవాభావం కలిగిన సంఘం మని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పులిపాటి పరమేశ్వరి, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం వెంకటేశ్వర్లు, కోశాధికారి బి.యాదయ్య ,జిల్లా ప్రతినిధి డి. సుందరయ్య,టి.మంజుశ్రీ వి.సుధారాణి ,టి. రత్నకుమారి,డి నారాయణ రెడ్డి, ఎంఅభిలాష్,షేక్ సులేమాన్,కే .వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : టీఎస్ యూటీఎఫ్ 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో ఆ సంఘ ంమండల అధ్యక్షులు సిలువేరు నారాయణ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగియగానే ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పున్న కృష్ణయ్య, కొండమీది



కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శి జంపాల అనిల్ కుమార్, జడ్.పి.హెచ్.ఎస్ నాంపల్లి ప్రధానోపాధ్యాయులు కే సంజీవరావు, ఉపాధ్యాయులు కె.అరుణ, కే.శిరీష, బి.రూప, హజ్రు, రజియుద్దిన్, సీతా వెంకటయ్య, కత్తి కృష్ణారెడ్డి, బి దామోదర చారి, కె. సతీష్, ఎస్. గిరి, ఎండి.సాదిక్, పి.విజయ భాస్కర్, బిక్షమయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేపట్టాలి

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-తిరుమలగిరి



రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేపట్టాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. శనివారం తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ లోకి అత్యధికంగా ధాన్యం వచ్చిన నేపథ్యంలో ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులు మార్కెట్ కు సెలవు ఇవ్వడంతో శనివారం ఒక్కసారిగా 60 వేల బస్తాలకు పైగా ధాన్యం వచ్చిందన్నారు. ఒకేసారి పెద్ద ఎత్తున ధాన్యం రావడంతో మార్కెట్ కు స్థలం సరిపోడం లేదన్నారు. గత ప్రభుత్వంలో మార్కెట్ ఆవరణంలో అనవసరంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అని దాదాపు 20,000 బస్తాలు పట్టే స్థలాన్ని నిర్మాణంతో ఆగం చేశారన్నారు. దానిని తప్పకుండా తొలగింపచేసి మునుపటిల ఉండేవిధంగా చేయిస్తానన్నారు. అదేవిధంగా మార్కెట్ కు ఎక్కువ ధాన్యం వచ్చిందని తక్కువ రేట్లకు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శికి సూచిస్తూ రోజుకు 25 వేల బస్తాల వరకే టోకెన్లు ఇవ్వాలని సూచించారు.ప్రతిరోజు ఉదయం నాలుగు గంటలకే మార్కెట్ గేటు తీయించాలని మార్కెట్ కార్యదర్శి కి సూచించారు. ఎందుకంటే ఈరోజు దాదాపు ఉదయం 5 గంటల నుండి 11 గంటల వరకు వందలాది ట్రాక్టర్లు రావడంతో రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడిందన్నారు. రైతుల కష్టాన్ని ఎవరైనా మార్కెట్ కమిటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై తక్కువ చేసే ప్రయత్నం చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, జిల్లా అధికార ప్రతినిధి కొండల్ రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, నాయకులు జిమ్మిలాల్, తిరుమని యాదగిరి, హీరూ నాయక్, కందుకూరి రోశయ్య, మరియు మార్కెట్ వ్యాపారస్తులు, కమిషన్ దారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా ఎగిరిశెట్టి అనిత

నవతెలంగాణ -చింతపల్లి

నల్గొండ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధిగా చింతపల్లి మండలంలోని కురంపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ ఎగిరిశెట్టి అనిత శనివారం నియమితులయ్యారు. నియామక పత్రాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి బిజెపి కార్యాలయంలో అందజేశారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు, బిజెపి నాయకులకు రాష్ట్ర నాయకులకు మండల నాయకులకు మండల అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు.



నవతెలంగాణ
సమస్త తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | ఏప్రిల్ 14. 2024 | www.navatelangana.com

విద్యుత్ తీగలు తగిలి గడ్డి దగ్ధం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

విద్యుత్ తీగలు గడ్డిలోడుతో వెళ్తున్న డీసీఎంకు తగలడంతో గడ్డిదగ్ధమైన సంఘటన శనివారం మండలంలోని సుంకేనపల్లి గ్రామ శివారులో జరగింది. గడ్డి లోడు తో వెళుతున్న డీసీఎం వ్యానుకు విద్యుత్ తీగలు తగిలి మంటలు అంటుకోవడం తో డీసీఎం లో ఉన్న గడ్డి పూర్తిగా దగ్ధమై డీసీఎం కు మంటలు అంటుకున్నాయి.అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పటం తో ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదం లో డీసీఎం తో పాటు 2లక్షల నష్టం జరిగినట్లు రైతు తెలిపారు.

నాటు సారా స్వాధీనం



నవతెలంగాణ -తుంగతుర్తి

ఎక్సైజ్ శాఖ, పోలీస్ వారు సంయుక్తంగా చేసిన దాడులలో ఐదు లీటర్ల నాటుసారా లభించగా పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసినట్లు తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఏనెకుంట తండాలో సోదాలు నిర్వహించగా బానోతు లింగమ్మ భర్త సోములు ఇంటి వద్ద 5 లీటర్ల నాటు సారా లభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ మూర్తి ఎక్సైజ్ సిబ్బంది సివిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవకాశవాదులకు వ్యతిరేకంగా పోరాడేది ఎర్రజెండానే

- కమ్యూనిస్టులు గెలిపే ప్రజల గెలుపు
- భువనగిరిలో ధన బలం, ప్రజాబలం మధ్య పోటీ
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



అవకాశవాదులకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడేది ఎర్రజెండానే అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సత్య ఫంక్షన్ హాలో నిర్వహించిన సీపీఐ(ఎం) మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్‌ను పార్లమెంటుకు పంపేందుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. భువనగిరి గడ్డపై సీపీఐ(ఎం) గెలిస్తే ప్రజల పక్షాన పార్లమెంటులో ప్రజా గొంతుకై వినిపిస్తారని పేర్కొన్నారు. పదేండ్లుగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రైవేట్ పరం చేస్తూ దేశంలో ఎన్నడు లేని విధంగా నిరుద్యోగాన్ని పెంచి పోషించిందన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసిన చరిత్ర ఎర్రజెండదని అన్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలలో ఒకపక్క ధన బలంతో వస్తున్న అభ్యర్థులకు , మరోపక్క ప్రజా బలంతో వస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థికి జరుగుతున్న యుద్ధంలో ఎగిరేది ఎర్రజెండా అనే అని ధీమా వ్యక్తం చేశారు. రాజ్యాంగం రక్షించాలన్నా , ప్రజాస్వామ్యంను పరిరక్షించాలన్నా కేంద్రంలో బీజేపీని సాగనంపాలన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక అవినీతికి చట్టబద్ధత కలిగించిందన్నారు. ఎలక్ట్రోల్ బాండ్స్ రూపంలో 1600 కోట్ల రూపాయల అవినీతి జరిగితే 800 కోట్ల రూపాయలు బీజేపీకి చేరాయన్నారు. ఈ బాండ్స్ చట్ట విరుద్ధమైనవని సీపీఐ(ఎం) పోరాడిందన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడం వల్ల అవినీతి బయటికి వచ్చిందన్నారు.లిక్కర్ కేసులో బీజేపీ ఆరవిందో ఫార్మా కంపెనీ అధినేత శరత్ చంద్రారెడ్డి ద్వారా రూ.60 కోట్లు ముడుపులు ముట్టాయన్నారు. మునుగోడు నియోజకవర్గవెనుకబాటుకు కారణం గత పాలకులే కారణమన్నారు.

గత ఎర్రజెండా చరిత్రను పునరావృతం చేయాలి

జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడే ఎర్రజెండ చరిత్రను పునరావృతం చేయడానికి కార్మికులు కర్షకులు నడుం బిగించి భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఎర్రజెండా కు పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా కార్యకర్తలు గ్రామ గ్రామాన ఎర్రజెండా చేసిన పోరాటాలను ప్రజలకు వివరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైతంగ సాహిత పోరాటంలో కమ్యూనిస్టులు వీరవచిత పోరాటాలు చేశారని గుర్తు చేశారు. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగిన రైతాంగ సాయుధ పోరాటంలో ఎంతోమంది కమ్యూనిస్టులు ప్రాణాలను అర్పించారని అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో నవభారత నిర్మాత జవహర్లాల్ నెహ్రూ కంటే అత్యధిక ఓట్లు సాధించి , గెలిచిన వ్యక్తి రావి నారాయణరెడ్డి అని అన్నారు. అలాంటి ఘనమైన చరిత్ర కలిగిన ఈ ప్రాంతం లో కమ్యూనిస్టుల పాత్ర ఏందో ప్రజలందరికీ తెలుసునని అన్నారు . నిత్యం ప్రజా సమస్యల కోసం పోరాడే పార్టీ ఒక ఎర్రజెండానే అని అన్నారు. మండల సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం , డీవైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అయితగొని విజయ్ , జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్ , మునుగోడు నియోజకవర్గ సోషల్ మీడియా బాధ్యులు జేరిపోతుల ధనంజయ గౌడ్ , మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి , వి.హనుమయ్య , జి.రాములు , లింగస్వామి , కాంతయ్య , దొండ వెంకన్న , ఎట్టయ్య , బొందు అంజయ్య , జిల్లా పెల్లి యాదయ్య , కట్ట లింగస్వామి , బి.నరసింహ , వై.ఈరయ్య తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి మార్కెట్‌కు రికార్డు స్థాయిలో ధాన్యం

- మార్కెట్‌కు 50,204 బస్తాల ధాన్యం రాక
- కిలోమీటర్ మేర నాలుగు గంటల పాటు ట్రాఫిక్ అంతరాయం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కు రెండు రోజులు సెలవు ఇవ్వడంతో శనివారం రికార్డు స్థాయిలో 50,204 బస్తాల ధాన్యం వచ్చినట్లు ధాన్యం కొనుగోలు గరిష్ఠంగా క్వింటాకు రూ.2300, కనిష్ఠంగా రూ.1700, మధ్యరకం రూ.1800నుండి 2000. ధర పలికినట్లు మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ వెల్లడించారు.గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసిన మార్కెట్ కు ధాన్యాన్ని తీసుకురావడానికి రైతులు మొగ్గు చూపుతున్నారు. ఎండ తీవ్రత ఉండడంతోపాటు కొనుగోలు కేంద్రాల్లో ఆలస్యంగా కాంటాలు అవుతుండడంతో రైతులు మార్కెట్ బాట పడుతున్నారు.

నాలుగు గంటల పాటు ట్రాఫిక్ అంతరాయం

రంజాన్ సందర్భంగా మార్కెట్ కు 11, 12 తేదీలలో సెలవు దినాలుగా ప్రకటించడంతో శనివారం ఉదయం రైతులు వందలాది ట్రాక్టర్లతో రికార్డు స్థాయిలో మార్కెట్ కు ధాన్యం తీసుకురావడంతో సూర్యాపేట జనగాం రోడ్ లో ఒక కిలోమీటర్ మేర వాహనాలు నిలిచి దాదాపు నాలుగు గంటల పాటు రాకపోకలకు అంతరాయం కలిగింది. పోలీసువారి సహకారంతో మార్కెట్ సిబ్బంది త్వర త్వరగా ధాన్యం లోడులను మార్కెట్లోకి దించుకోవడంతో ట్రాఫిక్ సమస్య క్లియర్ అయింది

మార్కెట్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం

మార్కెట్ కార్యదర్శి శ్రీధర్

వ్యవసాయ మార్కెట్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పిస్తున్నాం. రెండు శాతం కమిషన్ విక్రయించుకుని రైతులకు డబ్బులు చెల్లించడం జరుగుతుంది. దీనితో ఇతర జిల్లాల నుంచి రైతులు వచ్చి ధాన్యం సరుకులను విక్రయించుకుంటున్నారు.



ఐఐటీ, కార్పొరేట్ కళాశాలలకు ఎంపికైన శ్రీజివిఆర్ ఐఐటీ ఫౌండేషన్ విద్యార్థులు

- అభినందించిన ఎమ్మెల్యే బీఎల్ఆర్, చైర్మెన్ భార్గవ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

హైదరాబాద్ డిడీ కాలనీ ఉప్పల్‌నారాయణ స్టార్ సూపర్ సిఓ స్కూల్లో 6, 7, 8వతరగతిలో మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ ద్వారా జీవిఆర్ ఐఐటి కోచింగ్ సెంటర్ ద్వారా కార్పొరేట్ స్కూల్ కు పది మంది విద్యార్థులు ఎంపికయ్యారనినారాయణ డిడి కాలనీ ఉప్పల్ ఏజీఎం సమీర్ తెలిపారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో జీవిఆర్ ఐఐటి ఫౌండేషన్ సంస్థ డైరెక్టర్, కరస్పాండెంట్జి.వెంకట్రావు ఎంపికైన విద్యార్థులకు అడ్మిషన్స్ ఇచ్చారు. విద్యార్థిని, విద్యార్థులు అక్షిత పులిపాడు 8వ తరగతి,100 శాతం, కొండసాని రాస్య రెడ్డి 7 వ తరగతి 100శాతం, వట్టి కొండ దుర్గానాథ్ పులిపాడు 80శాతం, తోట విజయ్ 80శాతం, తోటబాల మణికంఠ 50శాతం, బాల చైతన్య మాదినపాడు 50 శాతం, ఎం.అమరసాయి లోకేష్ 40 శాతం, కే జస్వంత్ మిర్యాలగూడ 40శాతం, గౌతమ్ ఆలగడప 40శాతం, రానాక్ మిర్యాలగూడ 40శాతం సాధించారు.ప్రతిభ కనబర్చిన విద్యార్థులను .ఉపాధ్యాయులు ఉమా, సాజిదా వెంకటలక్ష్మి, అజ్మన్, నరేష్, శ్రీ చైతన్య భాష్యం గుంటూరు కేకేఆర్ గుడివాడ స్కూల్ ప్రతినిధులు, మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్ విద్యార్థులను అభినందించారు.



చెరువు పూడిక పనులు, నర్సరీలను పరిశీలించిన ఎంపీడీఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉపాధి హామీ కింద చేపట్టిన మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలోని చెరువు పూడికతీత పనులను శనివారం ఎంపీడీఓ ఎం. శేషగిరి శేషగిరిశర్మ సందర్శించి తనిఖీ చేశారు. ఎండ తీవ్రత ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున పని జరుగుతున్న ప్రదేశంలో కూలీలకు నీడ కోసం షెడ్, తాగునీరు, మెడికల్ కిట్ ఏర్పాటు చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికి ప్రతిరోజు 300 రూపాయలు వేతనం పడేవిధంగా కొలతల ప్రకారం పనిచేయాలని కోరారు. ఉదయం తొందరగా వచ్చి పని చేయాలని సూచించారు.. ఆయన వెంట మండల పంచాయతి అధికారి పద్మ, టెక్నికల్ అసిస్టెంట్ రేణుక, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీలత ఉన్నారు.

నీటి సమస్య లేకుండా వ్యవసాయ బోరుబావి నుండి నీటిని పైపులైను ద్వారా ఇంటింటికి నల్లాల ద్వారా నీటిని అందిస్తున్న తీరుని ఎంపీడీఓ, ఎంపీఓ పంచాయతీ కార్యదర్శి పరిశీలించారు. అదేవిధంగా హరితహారం నర్సరీని పరిశీలించి ఎండి పోయిన మొక్కల కవర్ల స్థానంలో విత్తనాలు వేసి మొక్కలు పెంచాలన్నారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి పద్మ, టెక్నికల్ అసిస్టెంట్ రేణుక, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీలత ఉన్నారు.

ఘనంగా శ్రీ కంఠమహేశ్వర విగ్రహ ప్రతిష్టాపన



నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో నిర్మించిన శ్రీ కంఠమహేశ్వర దేవాలయంలో శనివారం కన్నుల పండుగగా వేద పండితులు ఇరూవంటి రామయ్య శర్మ, సత్యనారాయణ శాస్త్రి, రమణ శాస్త్రీల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠను నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్నేశ్వర హెూమం, దిష్టికుంభం, భాజా భజంత్రీల నడుమ, మాలధారణ స్వాముల హర్షధ్వానాల మధ్య గత నాలుగు రోజులుగా ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళలు బోనాలతో భారీ ఊరేగింపు నిర్వహించినారు. అంతకుముందు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మేకపోతుల జానయ్య, గ్రామ పెద్ద గౌడ్ మేకపోతుల రాందాస్, వైస్ చైర్మన్ అవిరేసి ప్రవీణ్, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, దేవాలయ వైస్ చైర్మన్ మేకపోతుల నవీన్, కోశాధికారులు గూడపూరి సైదులు, మేకపోతుల సైదులు(ఎల్ఐసి), ఏఎస్ఐ మేకపోతుల శంకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజలను నమ్మించి నట్టేట ముంచింది

మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కాంగ్రెస్ పార్టీ గడిచిన శాసనసభ ఎన్నికలలో ప్రజలను నమ్మించి, అమలు కాని హామీలను అమలు చేస్తామని మాయమాటలు చెప్పి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచిందని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి విమర్శించారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో శనివారం ప్రకాష్ గార్డెన్ ఆవరణలో భువనగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ని గెలిపించాలని కోరుతూ మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మిన వారిని నట్టేట ముంచుతుందని ఘాటుగా విమర్శలు చేశారు. ప్రజలను గాలికి వదిలేసి ఢిల్లీలో కప్పం కడుతున్నారన్నారు. పెన్షన్లు సకాలంలో అందడం లేదని, 100 రోజుల పాలనలో ఎన్నికల హామీలు జరగలేదని విమర్శించారు. మరోసారి పార్లమెంట్ ఎన్నికల తర్వాత అన్ని హామీలు అమలు చేస్తామని, హామీలన్నీ ఎత్తేసే కుట్ర పన్నుతున్నారని పేర్కొన్నారు.



రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మద్దతు ధర 500 లేదని అమాల్ కాలేదన్నారు. కెసిఆర్ వెంట యాభై లక్షల మంది సైన్యం ఉందన్నారు. మిమ్మల్ని వంద మీటర్ల లోతున బొంద పెడతారన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ కొరిగింది లేదని, రాష్ట్రం ఏర్పడ్డాక బిఆర్ఎస్ తోనే అభివృద్ధి జరిగిందని చెప్పారు. కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ఏం చేయలేదని విమర్శించారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ మాట్లాడుతూ బలహీన వర్గాల పక్షాన నిలిచి పనిచేస్తానని, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తానని, ఆయన విద్య వైద్యం ఉచితంగా అందేలా చూస్తానని సభాముఖంగా పేర్కొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, అది శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ , రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్ , మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, యాదగిరిగుట్ట జడ్పిటిసి తోటకూర అనురాధ, పిఏసీఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం, వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ మురహరి, జిల్లా ఆర్టీఏ సభ్యులు పంతం క్రిష్ణ, జిల్లా నాయకులు బోట్ల పరమేశ్వర్, గడ్డమీది రవీందర్, పో రెడ్డి శ్రీనివాస్, కరే వెంకటయ్య, జూకంటి రవీందర్, గంగుల శ్రీనివాస్, పుట్ట మల్లేశం, రచ్చ రామ నరసయ్య ,కోరుకొప్పుల కిష్టయ్య, ఏసీరెడ్డి మహేందర్ రెడ్డి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జగదీష్ రెడ్డికి ఘన సన్మానం..

బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అలేరు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక ముఖ్య నాయకుల, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డికి, టేస్కాబ్ వైస్ చైర్మన్ గొంగడి మహేందర్ రెడ్డి తో కలిసి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ శాలువా పూలమాలలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బిక్కు నాయక్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య , జడ్పీటిసిలు తోటకూర అనురాధబీరయ్య, చామకూర గోపాల్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మందడి రామకృష్ణ రెడ్డి , గడ్డమీద రవీందర్ గౌడ్, మోత్కుపల్లి జ్యోతిప్రవిణ్, జూకంటి రవీందర్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గడ్డమీద పాండరి గౌడ్, బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగ బాలు వివిధ మండలాల, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, గంగుల శ్రీనివాస్ యాదవ్, శ్రీ బొట్ల యాదగిరి, శ్రీ కర్రె వెంకటయ్య గారు, బీసు చందర్ గౌడ్ గారు, కె.నరేందర్ రెడ్డి, పోలగాని వెంకటేష్ గౌడ్, యమ్.డి ఖలీల్, యాదగిరిగుట్ట పట్టణ బి.ఆర్.ఎస్ నాయకులు పాపట్ల నరహరి, యమ్‌పిపి లు, సింగిల్ విండో చైర్మన్‌లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిలో విండో డైరెక్టర్లు, మహిళ విభాగం అధ్యక్షురాలు,మాజీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు యువజన ,విద్యార్థి విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వంలో దళితులపై కుట్ర కేసులు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

నరేంద్ర మోడీ పాలనలో దళితులపై కుట్ర కేసులు నమోదు అవుతున్నాయని దళిత కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల లింగస్వామి అన్నారు. మండల కేంద్రంలో శనివారం సీపీఐ కార్యాలయంలో దళిత కుల పోరాట సమితి ఆలేరు మండల సమితి సమావేశం బొడ్డు ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ప్రభుత్వం దళితులకు దళిత బంధు, ఎస్సీ కార్పొరేషన్ కింద లోన్స్, అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు రేషన్ కార్డులు, అంత్యోదయ కార్డులు సాగు చేసుకోవడానికి సాగుభూములు ఇవ్వాలని సభాముఖంగా ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ దళితులపై ధమనకాండ సాగుతుందని చెప్పారు. అనంతరం ఆలేరు దళితకుల పోరాట సమితి నూతన కమిటీ ఎన్నిక ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా బొడ్డు ఆంజనేయులు, కోకన్వీనర్ క్యాదపాక కృష్ణయ్య, కమిటీ సభ్యులు లక్ష్మి, జంగసరల, చిత్రనీలమ్మ, మల్లయ్య, శంకర్ తదితర సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాటర్ జానమ్మ, పోతు ప్రవీణ్, నాగమణి ,పూలమ్మ, బాలమణి , యాదమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత సహకార సంఘాల రుణాలు రద్దు చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

చేనేత సహకార సంఘాల(సొసైటీల)కు గతంలో ఇచ్చిన రుణాలను రద్దుచేసి, నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జల్ది రాములు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత పనులు లేక ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న చేనేత కార్మికులకు ప్రభుత్వం ఆదుకోవాలని, చేనేత సొసైటీలో నిలువ ఉన్న వస్త్రాలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు. చేనేత కార్మికులకు చేనేత మిత్ర అమలు చేయాలని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చేనేత కార్మికుల కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్న కుటుంబానికైనా తెల్లరేషన్ కార్డు అందజేసి పెన్షన్ మంజూరు చేయాలని, జియో టాక్ చేసిన ప్రతి చేనేత కార్మికుడికి త్రిఫ్ట్ ఫౌండ్ పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ



కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు సుల్తాన్ పురుషోత్తం, మండల అధ్యక్షులు మహేశ్వర మురళి, కార్యవర్గ సభ్యులు శ్రీరాములు సత్యనారాయణ,మండల చేనేత కార్మిక నాయకులు గుర్రం నరసింహ, సుల్తాన్ కృష్ణమూర్తి, శ్రీను, ఎలగందుల దేవదాస్, రచ్చ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాల వారధి ఎండి.జహంగీర్‌ను గెలపించండి

నవతెలంగాణ-శాలిగౌరారం



ప్రజా పోరాటాల వారధి సీపీఐ(ఎం) అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఎండి. జహంగీర్ గెలుపును కాంక్షిస్తూ శనివారం మండలకేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజా పోరాటాల చేస్తూ నిత్యం ప్రజల్లో అంటూ ఉద్యమాలు చేస్తున్న సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి జహంగీర్ సుత్తె కొడవలి నక్షత్రం గుర్తు పై ఓటు వేసి ప్రజలందరూ ఆదరించాలని కోరారు. ప్రభుత్వాలు ప్రజల పై ధరల భారాలు మోపినప్పుడల్లా ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తూ నిత్యం ప్రజల్లో చైతన్యం కలిగిస్తూ ఉన్న కమ్యూనిస్టులను ఆదరించి అందరూ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చలకాని మల్లయ్య మండల నాయకులు కల్లూరి లింగయ్య సైదుల శీను గుండ్లపల్లి వెంకన్న బట్ట రామ చంద్రు దేనకల్ లింగయ్య బట్ట లింగ ప్రసాద్ అవనిజ ముక్కా మేరమ్మ జ్యోతి సంపత్‌లు పాల్గొన్నారు.

గుండ్రాంపల్లిలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-చిట్యాల టౌన్

మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో శంకర నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై, అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆట) సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం శనివారం ముగిసింది. ఆగ్రామానికి చెందిన ఏసిరెడ్డి శ్రీరాంరెడ్డి, ఏసిరెడ్డి కృపాకర్ రెడ్డిల జ్ఞాపకార్థం అమెరికన్ తెలుగు అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఏసిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా కాటరాక్ట్ (కంటిశుక్లం) శస్త్ర చికిత్స వైద్య శిబిరం ముగిసింది. తొమ్మిది రోజులు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఈనెల 960 మందికి శంకర నేత్రాలయ వైద్యనిపుణులచే కంటి పరీక్షలు నిర్వహించగా 86 మందికి కాటరాక్ట్ (కంటిశుక్లం) ఉన్నట్లు గుర్తించి వైద్యులు ఉచితంగా శస్త్ర చికిత్సలు చేశారు. అనంతరం వారికి మెడికల్ కిట్లను పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి చూపు పై అశ్రద్ధ వహించవద్దని, కంటిచూపు సక్రమంగా ఉన్నప్పుడే ఒకరిపై ఆధారపడిన జీవించే ఆస్కారం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచి ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, గ్రామస్తులు బొడిగె సైదులు, కుంభం భాషయ్య, పానుగుళ్ల వెంకటేశం, జవాజి శేఖర్, బత్తుల వెంకటేశం, వైద్యులు శంకర్, అభిషిక్త, శ్వేత, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బైరం రాజు ఆప్తమాలజిస్ట్ తమిళ్, గోపీనాథ్, మురళి, భరత్, సిబ్బంది మోసస్, రంజిత్ కుమార్, శివ, ప్రశాంత్, బాలు ప్రసాద్, ఉదయ్ కిరణ్, వెంకటేషన్, మురుగన్, సత్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించండి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



ధర్మారెడ్డి పల్లి, పిలాయి పల్లి కాలువల తో పాటు, బ్రాహ్మణ వెల్లంల వంటి సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి కావాలంటే భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్ ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య విజ్ఞప్తి చేశారు. చిట్యాల మున్సిపల్ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో శనివారం నిర్వహించిన ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎలాంటి సాగు నీటి ప్రాజెక్టులు లేని చిట్యాల, నార్కట్ పల్లి మండలాలకు ఉపయోగపడే ధర్మారెడ్డి పల్లి, పిలాయి పల్లి కాలువల ద్వారా నీరు అందించేందుకు సంబంధిత ప్రజా ప్రతినిధులు, రాజకీయాలకతీతంగా పని చేయకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం గ్రామంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తో కలిసి ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు బొబ్బలి సుధాకర్ రెడ్డి, చొప్పరి లింగయ్య, పాలమాకుల అర్జున్, మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లయ్య, సంధ్యారాణి, పోతులూరి,లచ్చయ్య,లింగయ్య, యాదయ్య, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

భారతీయుల విశ్వాస పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగం

- బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



దేశంలో ప్రతి పౌరుని కి అన్ని విధాలా విద్య, ఉద్యోగ, అభివృద్ధి, సంక్షేమం, సమాన హక్కులు అవకాశాలు కల్పించిన ఏకైక భారతీయుల విశ్వాస గ్రంథం భారత రాజ్యాంగం అని ప్రముఖ న్యాయవాది, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి అన్నారు. డాక్టర్ అంబేద్కర్ జయంతి లో భాగంగా శనివారం స్థానికమహిళా డిగ్రీ కళాశాల లో ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులందరు అంబేద్కర్ ని స్ఫూర్తి గా తీసుకొని మంచిగా చదివి జ్ఞానవంతులు కావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసేన్, న్యాయ సేవ సంస్థ సభ్యులు మారపాక వెంకన్న, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బొల్లెద్దు వెంకట రత్నం, న్యాయవాది, వ్యక్తిత్వ వికాస నిపుణులు కోక రంజిత్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.